



# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 24-04-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 187 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## రైతులకు అవసరమైన వంగడాలు
# విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### వ్యవసాయం, ఇతర శాఖలపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రబీలో ఇ- క్రాప్ బుకింగ్‌పై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు. 48.02 లక్షల ఎకరాల్లో ఇ-క్రాప్ బుకింగ్ పూర్తయిందని వెల్లడించారు. 97.5 శాతం ఇ - క్రాపింగ్ పూర్తి చేశామన్నారు. ఇ-క్రాపింగ్ చేసుకున్న రైతులందరికీ కూడా డిజిటల్ రశీదులు, భౌతికంగా రశీదులు ఇచ్చామని తెలిపారు. ఈ డేటాను సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంటుకు, మార్కెటింగ్ డిపార్ట్‌మెంటుకు పంపించామని అధికారులు పేర్కొన్నారు. 3953 ఆర్బీకే స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు (సీహెచ్‌సీ)లకూ, 194 క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలకూ మే 20లోగా వైఎస్సార్ తరువాయి 4లో..

స్వాతంత్ర్యానంతరం పంచాయతీ రాజ్ వ్యవస్థ
# నిర్వీర్యమైంది

### : ప్రధాని మోదీ



రేవా: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత పంచాయతీ రాజ్ వ్యవస్థ నీరుగారి పోయిందని ప్రధాని నరేంద్ర మోదీవిమర్శిం చారు. నేడు పంచాయతీ రాజ్ దివస్ సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని రేవాలో ప్రధాని మోదీ ప్రసంగించారు. వందల, వేల సంవత్సరాల చరిత్ర గల పంచాయతీ రాజ్ వ్యవస్థ స్వాతంత్ర్యం సిద్ధించాక నీరుగారి పోయిందని దుయ్యబట్టారు. స్వాతంత్ర్యా నంతరం అధిక కాలం పాటు ప్రభుత్వాన్ని నడిపిన పార్టీ గ్రామాల నమ్మకాన్ని వమ్ము చేసిందని విమర్శించారు.

ఈ సందర్భంగా మధ్యప్రదేశ్‌లో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.2300 కోట్లతో వివిధ రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో తరువాయి 2లో..

## మే, జూన్ ప్రత్యేక దర్శన టికెట్ల కోటా నేడు విడుదల : తితిదే



తిరుమల, (విజయభాను న్యూస్) : శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఏప్రిల్ 25న ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఒక ప్రకటనలో తెలిపింది. మే, జూన్ నెలకు సంబంధించిన 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మంగళవారం ఉదయం 10గంటలకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తితిదే వెల్లడించింది. ఈ మేరకు తరువాయి 2లో..

# ఏపీ- ఒడిశా రహదారి కార్పొరేషన్ల మధ్య ఒప్పందం

అమరావతి, (విజయభాను న్యూస్) : ఏపీ-ఒడిశా రహదారి కార్పొరేషన్ల మధ్య మొదటి అనుబంధ పరస్పర అంగీకార ఒప్పందం కుదిరింది. గత ఒప్పందాలకు అనుబంధంగా రెండు కార్పొరేషన్లూ పరస్పర రవాణా అంగీకార ఒప్పందానికి వచ్చాయి. ఈ మేరకు ఏపీలో 25,383కి.మీ మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఒడిశాకు.. ఒడిశా రాష్ట్రంలో 25,644 కి.మీ మేర స్టేజ్ క్యారియర్లుగా తిప్పేందుకు ఏపీకి అవకాశం కలుగుతుంది. పరస్పరం ఖరారైన రూట్లలోనే ఇరు రాష్ట్రాల వాహనాలు తిరగనున్నాయి. బస్సుల వారీగా రూట్ పర్మిట్లు జారీ చేసుకోవాలని ఇరు పక్షాల అధికారులు నిర్ణయించారు. రెండు రాష్ట్రాల్లో తిరిగే బస్సులకు తెలుగు-ఒడియా-ఆంగ్లంలో బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో బస్సులకు తాత్కాలిక స్టేజ్ క్యారియర్ అనుమతి కల్పించారు. ఒప్పందం ప్రకారం ఒడిశాలో 20 రూట్లలో ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులు నడపగా..ఏపీలోని 24 రూట్లలో ఒడిశా ఆర్టీసీ బస్సులు తిరగనున్నాయి.




# రెండు లక్షలు దాటి భక్తులకు నిజరూప దర్శనం

### గతంలో ఎన్నడూ లేనంతగా రెట్టింపు స్థాయిలో భక్తులు రాక

### - రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** శ్రీ సింహాచల అప్పన్న చందనోత్సవం సంధర్భంగా భక్తులు అనుకున్నదానికంటే రెట్టింపు స్థాయిలో వచ్చి స్వామి వారి నిజరూప దర్శనం చేసుకున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో చందనోత్సవం యాత్ర కు సంబంధించి పత్రికా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి చందనోత్సవం యాత్రకు భక్తులు రెట్టింపు స్థాయిలో వచ్చారని తెలిపారు. గత సంవత్సరపు తప్పిదాలను సమీక్షించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంకా అదనపు ఏర్పాట్లు చేసామని, అయినను భక్తులు ఇంకా అధిక సంఖ్యలో ( సుమారుగా మొత్తం రెండు లక్షల ఇరవై వేలు) రావటం వలన మరియు వీఐపీలు తాకిడి అధికంగా ఉన్నందున కొంతమేర భక్తులకు అసౌకర్యం కలిగిందని తెలియజేశారు. రెండు రోజులు శెలవు దినములు కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని అందువల్ల దర్శనం చేసుకోవడంలో కొంత ఆలశ్యం జరిగిందని , ఎక్కడా ఎటువంటి తోక్కిసలాట జరగలేదని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగుకుండా ఉండేందుకు కొంత సమయం తర్వాత అంతరాలయం దర్శనాలను కూడా వినిపివేసినట్లు తెలిపారు.ఒకే రోడ్డు మార్గం ఉండుట వలన పెద్ద మొత్తంలో వాహనాలు వచ్చినందున అంతరాయం ఏర్పడిందని అన్నారు.

ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగలేదని స్పష్టం చేసారు. వారికి దర్శనం కోసం క్యూలైన్ల ఏర్పాటు, మంచినీరు, మజ్జిగ సరఫరా తదితర ఏర్పాట్లుపై సామాన్య భక్తులు సంతృప్తి చెందారని మంత్రి తెలిపారు. రూ. 1000/- మరియు రూ 1500/-టికెట్లు జారీ విషయంలో జిల్లా యంత్రాంగం తెలిపిన దాని కంటే అధనంగా జారీ అయినట్లుగా తన దృష్టికి వచ్చిందని దానిపై విచారణ జరిపి అందుకు భాద్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ1000/- మరియు రూ 1500/- తరువాయి 2లో..


## జీవో నంబర్-1పై త్వరగా తేల్చండి

### : ఏపీ హైకోర్టుకు సుప్రీం సూచన

దిల్లీ: ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-1 వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌ను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. తెదేపా నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ ధర్మాసనం.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఈ కేసుపై ఏపీ హైకోర్టు విచారణ ముగించి తీర్పును వాయిదా వేసింది. తీర్పు జాప్యంపై పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. జనవరి నుంచి తీర్పు పెండింగ్‌లో ఉన్నట్లు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వీలైనంత త్వరగా తుదితీర్పు ఇవ్వాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది.

## ఆధారాల్లేకుండా నేరారోపణలు చేయొద్దు..

### అప్రమత్తంగా ఉండండి.. జనసైనికులకు పవన్ బహిరంగలేఖ



అమరావతి, **(విజయభాను న్యూస్) :** జనసైనికులు అప్రమత్తంగా ఉండాలని.. మాట్లాడేముందు వాస్తవాలను నిర్ధారించుకోవాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సూచించారు. ఈ మేరకు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులను ఆయన బహిరంగ లేఖ రాశారు. కుట్రలకు పాల్పడుతున్నట్లు సమాచారం.. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసం మనం శ్రమిస్తున్న తరుణంలో మన దృష్టి మళ్లించేందుకు, భావజాలాన్ని కలుషితం చేసేందుకు కొన్ని శక్తులు నిరంతరం పనిచేస్తున్నాయి. మన పార్టీ పట్ల ఉన్న సానుకూల దృక్పథాన్ని దెబ్బతీసే కల్పిత సమాచారాన్ని శ్రేణులకు చేర్చి కుట్రలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉంది. వాటిని మనం అర్థం చేసుకుని పార్టీ తరువాయి 2లో..

## అవినాష్ ముందస్తు బెయిల్ ఉత్తర్వులు నిలిపివేసిన సుప్రీం



దిల్లీ: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డికి బెయిల్ వ్యవహారంపై వివేకా కుమార్తె సునీత సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఆమె తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, అవినాష్ తరఫున మరో సీనియర్ న్యాయవాది ముకుల్ తరువాయి 2లో..



# సమస్త జీవరాశిని కాపాడండి

## పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయండి

## పక్షులు చిన్నచిన్న జీవుల కోసం నీరు ఆహారం ఏర్పాటు చేయండి

## విశాఖపట్నం డి.ఎల్.డి.ఓ పూర్ణిమా దేవి





ద్వారకానగర్ (విజయభాను న్యూస్) : సమస్త జీవరాశిని కాపాడండి అని విశాఖ డి ఎల్ డి ఓ పూర్ణిమ దేవి కోరారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఆల్ ఇండియా రేడియో చేరువలోని హార్బర్ పార్కులో విద్యార్థులు గృహిణి లతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చేతుల మీదుగా పిచ్చుక గూళ్ళు, నీరు ఆహారం పెట్టుకోవడానికి మట్టి పాత్రలు పంపిణీ చేశారు. ఆ పిచ్చుకల గూళ్ళు మట్టి పాత్రలు గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో అందజేసింది అన్నారు. రానున్న మండువేసవిలో నీళ్లు ఆహారం లేక పక్షులు చిన్న చిన్న మూగజీవాలు మృత్యువాత పడే ప్రమాదం ఉందన్నారు దీనిని తీసుకొని హార్బర్ పార్క్ లో ఉన్న అనేక రకాల పక్షులు ఉడతలు ఇతర జీవులకు అందుబాటులో నీరు ఆహారం ఉంచుదాం అన్నారు. అలాగే పిచ్చుకలకు గూళ్ళు ఏర్పాటు చేయడం ద్వారా వాటి సంతతి అభివృద్ధి చెందడానికి హితోదికంగా మనమంతా కృషి చేద్దాం అన్నారు. పక్షులు ప్రధానంగా ఉడతలు ద్వారా అడవి వ్యాప్తి చెందుతాదిని, ఫలితంగా ప్రాణవాయువు శాతం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. వర్షాలు కురిసిన తర్వాత పక్షులకు ఆహారాన్ని ఇచ్చే పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లకు ప్రాధాన్యతనిచ్చి నాటుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి,మరిచిన పాలకులపై పోరాడుదాం

## - 15వ వార్డులో ఇంటింటికి సిపిఐ



విశాఖపట్నం (విజయభాను న్యూస్): సిపిఐ ఆధ్వర్యంలో 15వ వార్డు అంబేద్కర్ నగర్, డాక్టర్స్ కాలనీ, హిల్ వేవ్ గార్డెన్స్ ప్రాంతాల్లో మోడీ హటావో,దేశ్ బచావో. ప్రభుత్వ రంగ సంస్థల కాపాడాలని పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు అదుపు చేయాలని జీవీఎంసీ పెంచిన మురుగునీరు పన్ను . బాత్రూం పన్నులు రద్దు చేయాలని అధిక పన్నులు పెంచి ప్రజల బారాలు మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని. నిరుద్యోగ యువతకుఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. నినాదాలు చేసుకుంటూ ఇంటింటి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వివిధ వీధులలో జరిగిన గ్రూపు సమావేశాల్లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ .. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పడాల గోవింద్ .పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ.అధికారంలోకి వచ్చిన తర్వాత.మనువాద భావజాలాలతో మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, అధికార దాహంతో అరాచక పాలన చేస్తూ భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని. మోడీ ప్రభుత్వ వినాశకర విధానాలపై ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తూ సిబిఐ,సిఐడి,ఇడి వంటి సంస్థల ద్వారా బెదిరించడమే కాకుండా సంవత్సరాలు తరబడి జైల్లో పెట్టి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు బిజెపి ప్రభుత్వం చూస్తుందని అధికారంలోకి రాగానే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ఆ ఆమె నిలబెట్టుకపోగా తొమ్మిదేళ్ల మోడీ పాలన లో కొత్తగా ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని.దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్. ఎల్ఐసి బ్యాంకులో రైల్వే విమానాశ్రయాలు బొగ్గు కనిజ పరిశ్రమలు మోడీ భక్తులైన అంబానీలు ఆదానిలు ఇతర పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు మోడీ అధికారానికి వచ్చేటప్పుడు 70. వేల కోట్లు ఉన్న ఆదానా ఆస్తి గడిచిన ఏడేళ్ల కాలంలో ఇది 16 లక్షల కోట్లు పెరిగిందని దీన్ని బట్టి మోడీ ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో అర్థమవుతుంది అన్నారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెట్టి పోలవరం, ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్,ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ. గిరిజన యూనివర్సిటీ,విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను సాధించడంలో, రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని సూచించారు, జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కొరకు రాష్ట్ర హక్కులను గాలికి వదిలేసారని దుయ్యబట్టారు.. మరోవైపు నిత్యాస వస్తుందనలు పెట్రోల్ డీజిల్ వంట కేసు ధరలు పెంపుతో ప్రజల సతమతమవుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను. మురుగు నీరు పన్ను చెత్త పన్నులు భారీగా విధించి ప్రజల నడ్డి విరిచిందని. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించి ప మభ్యపెడుతున్నారని ఆరోపించారు

కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో వైసీపీకి ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా బుద్ధి చెప్పాలని. పిలుపునిచ్చారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ. ఎన్ మధురెడ్డి. అడ్డూరి శంకర్. దారపు లక్ష్మణ్ రెడ్డి. రావి కృష్ణ. రౌతు నాయుడు. ఏ దీక్షిత్. ఎం పరసయ్య. అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్లడ్ వాల్ నిర్మాణానికి నిధులేవి

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు ముప్పులి లిప్రాంతాలలోని రోడ్లను ఎత్తు చేయాలి బీసీసేన ప్రధాన కార్యదర్శి సత్తిబాబు డిమాండ్

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానంలోని వరద ముప్పు ప్రాంతాల్లోని ఫ్లడ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఏడాది గడుస్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వానికి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని తక్షణం నిధులు కేటాయించి రక్షణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ శాఖ ప్రధాన కార్యదర్శి ధరియాల తిప్ప రైతు సంఘం మాజీ అధ్యక్షులు మల్లాడి సత్తిబాబు డిమాండ్ చేశారు. గత ఏడాది జూన్ లో వచ్చిన వరదలు వలన భారీ ముప్పు సంభవించిన నేటికీ ప్రభుత్వం నిధులు కేటాయించకుండా నిమ్మకు నీలెత్తి వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. పరిపాలన అధికారి కార్యాలయానికి సమీపంలో ఉన్న జిఎంసి బాలయోగి కాలనీ, ఓల్డ్ రాజీవ్ నగర్, అలాగే వరద ముప్పు ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలు కల్పన కొరకు ఎటువంటి నిధులు కేటాయించకుండా కాలయాపన చేయటం దురదృష్టకరమన్నారు. వరదల వలన నష్టపోయిన బాధితులకు కంటి తుడుపు చర్యగా 5000 ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు, బాధితులు లక్షల రూపాయలు నష్టం జరిగినప్పటికీ ప్రభుత్వం వారికి పరిహారం అంద చేద్దామని ఉద్దేశం ఎక్కడ లేదన్నారు ఓట్లను దండుకోవడానికి ఓట్ల రాజకీయం చేశారని నష్టం జరగని వారికి కూడా 5000 పరిహారం అందజేశారని ఇటువంటి విధానాలు వలన బాధ్యతలను తీవ్రంగా నష్టపోతున్నారు. గత పాలకులు అవలంబించిన విధానాల వలన ఈ ప్రమాదాల సంభవిస్తున్నాయన్నారు తొలుత ఈ ప్రాంతాలకు రోడ్లను ఎత్తి చేసి ఉంటే అలాగే ఏటిగట్టు రక్షణ పనులు ఖచ్చితమైన నిబంధనలు పాటించుకుంటే ఈ పొరపాట్లు జరిగేవి కాదన్నారు కాంట్రాక్టర్ తో అధికారలు కొమ్మక్కోవడం వల్ల ఏటుకట్టుకు లికులై కాలనీలోకి నీరు వచ్చి ముప్పు బారిన పడుతుందన్నారు,

# ఘనంగా వెన్నెలాస్ వోగ్ వార్షికోత్సవ వేడుకలు



మధురవాడ (విజయభాను న్యూస్) : సాంప్రదాయ శాస్త్రీయ నృత్య కళాకారులకు చేయుతనిస్తు వెన్నెలాస్ వోగ్ యాజమాన్యం 2వ వార్షికోత్సవం సందర్భంగా 20 మంది భరతనాట్య నృత్య కళాకారులకు ఆభరణాలను అందించి వారి ఔదార్యాన్ని చాటుకుని రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధురవాడ చంద్రంపాలెం సమీపంలో టీవీఎస్ షోరూం పక్కన ఉన్న వెన్నెలాస్ వోగ్ కాస్మెటిక్స్, లిమిటేషన్ జ్యువలరీ, ఫ్యాషన్ జ్యువలరీ షోరూం రెండోవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ ఎస్సై ఎన్.సునీత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వెన్నెలాస్ వోగ్ చైర్మన్ సౌమ్య ఎస్సైని దుస్సాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ సాంస్కృతిక కళాలకు ప్రాధాన్యతనిస్తూ నిరుపేద నృత్య కళాకారులకు చేయుతనిస్తూ 3వేల రూపాయలు విలువైన భరతనాట్యం ఆభరణాలు ఇచ్చి ప్రోత్సహించిన వెన్నెలాస్ వోగ్ సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రానున్న కాలంలో ఈ సంస్థ ఈ ప్రాంతంలోనే అగ్రగామిగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి 2వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ పి సౌమ్య మాట్లాడుతు వెన్నెలాస్ వోగ్ స్థాపించి కాస్మెటిక్స్, లిమిటేషన్ జ్యువలరీ, ఫ్యాషన్ జ్యువలరీ , తదితర అన్ని రకాల బ్రాండ్ కలిగిన కాస్మెటిక్స్ అమ్మకాలను అందిస్తూ మహిళల ఆదరణ పొందుతున్నామని. తెలిపారు. అతి తక్కువ ధరకే మంచి క్వాలిటీ కలిగిన జ్యువలరీ వస్తువులను అమ్మకాలను అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రెండవ వార్షికోత్సవం సందర్భంగా దాదాపుగా వెయ్యి మంది మహిళలకు గాజుల సెట్లును ఉచితంగా అందిస్తున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. ఇదే విధమైన క్వాలిటీ కలిగిన జువెలరీ వస్తువులను మహిళలకు ప్రాధాన్యతనిస్తూ ఆకర్షణీయమైన డిజైన్లు కలిగిన ఆభరణాలను అందుబాటులోకి తీసుకొస్తామని సంస్థ సభ్యులు తెలిపారు.

# దుర్గాలమ్మ ఆలయంలో అన్నదానం



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్ 2 పరిధి చంద్రంపాలెం జాతర గట్టు వెలిసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద జోనల ఉమాశంకర్ జయంతి సందర్భంగా సోమవారం బక్కన్నపాలెంలో నివాసం ఉంటున్న చౌదరి మురళీ కృష్ణ, చిన్నారి దంపతులు ఆలయ ప్రాంగణంలో 100 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు సభ్యులు పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రెండు లక్షలు దాటి భక్తులకు నిజరూప దర్శనం

టికెట్లుపై ముద్రించిన సమయంలో కాకుండా భక్తులందరు ఒకే సమయంలో రావడం వల్ల దర్శనానికి కొంత ఆలస్యం, భక్తులకు ఇబ్బంది కలిగిందని అన్నారు. తెల్లవారు జామున 4 నుంచి 6.30 గం. మధ్యలో ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా దర్శనాలు జరిగాయని, సుమారు 7 గంటల ప్రాంతంలో ఒక ప్రైవేటు కారు మరియు 11 గంటల ప్రాంతంలో రెండు ప్రైవేటు కార్లు బ్రేక్ డౌన్ జరిగి ట్రాఫిక్ అంతరాయం జరిగింది అని తెలిపారు. పోలీస్ సిబ్బంది టాయ్ వెహికల్ ద్వారా వాటిని తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం జరిగినది అని అన్నారు . సాయంత్రం 4.30 , 6.30 మధ్యలో ఆర్టీసీ బస్సు టైర్ సంపులో ఇరుక్కుపోవడం వలన కొంతమేర ట్రాఫిక్ అంతరాయం జరిగిందని దానిని కూడా సరిదిద్దడం జరిగిందని అన్నారు. దర్శన టికెట్ల ముద్రణపై వచ్చిన ఆరోపణలపై చర్చించి దేవదాయ శాఖ సిబ్బంది వైఫల్యంపై విచారణ జరిపి అందుకు భాద్యులైన వారిపై తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆలయం వెలుపల భక్తుల రద్దీ గమనించిన జిల్లా కలెక్టర్ భక్తుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఆలయం లోపల ఉన్న భక్తులకు దర్శనం తొందరగా కల్పించి భైటకు పంపే క్యూలైన్ లను స్వయంగా పర్యవేక్షించి భక్తులకు దర్శనం తొందరగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. క్యూలైన్ లో భక్తులకు చల్లని మజ్జిగ, మంచినీరు, బిస్కట్లు పంపిణీ చేసామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లులలో ఎటువంటి లోపం జరగలేదని వివరించారు.అయితే భక్తులు దర్శనానంతరం ఎంతో తమ సంతృప్తిని వ్యక్తం చేసారని పేర్కొన్నారు.అదే భావంతో అధికారులు సాధ్యమైనంత ఎక్కువ మందికి దర్శనం కల్పించే ప్రయత్నం చేసారని అన్నారు.

భక్తులు ఉచిత దర్శనం చేసుకునేందుకు ఐదు కిలోమీటర్ల మేర అప్ హిల్ బస్టాండ్ నుండి లోవ తోట మీదుగా 2.6 మీటర్ల వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని , రూ. 300 భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలుగా 3.9 కిలోమీటర్ల నీలాద్రి గేటు నుండి 2.6 మీటర్ల వెడల్పాటి లాంటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రూ.1000 భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలుగా 2.4 కిలోమీటర్ల మేర మే ఐ హెల్ప్ యు నుండి 2.6 మీటర్లు వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.1500 విఐపి లు మరియు వివిఐపీ భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలుగా 0.3 కి.మీ మేరా మే ఐ హెల్ప్ యు నుండి 2.6 మీటర్ల వెడల్పాటి బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . 82 పర్మినెంట్ టాయిలెట్లు , 75 మొబైల్ టాయిలెట్లు , కొండ దిగువన 55 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భక్తులందరికీ ఉచిత అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున చలువ పందిళ్ళు ఏర్పాటు చేశామని అన్నారు.కొండ పై భాగాన , దిగువ ప్రాంతంలో పెద్ద మొత్తంలో కార్లు మరియు బైకులు కొరకు పార్కింగ్ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రెండవ ఘాట్ రోడ్డు ఏర్పాటు కు ముఖ్యమంత్రి గారితో చర్చించి చర్యలు తీసుకుంటామని , మరల ఇటువంటి తప్పిదాలు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కొత్తగా క్యు లైన్ల ఏర్పాటు, అదనపు పార్కింగ్ కొరకు సమగ్ర ప్రణాళిక చేస్తామని అన్నారు.

## మే, జూన్ ప్రత్యేక దర్శన టికెట్ల కోటా 25న విడుదల : తితిదే

భక్తులు తితిదే అధికారిక వెబ్సైట్ https:tirupatibalaji.ap.gov.in లో మాత్రమే దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. నకిలీ వెబ్సైట్లను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేసింది. భక్తులు దర్శన టికెట్ల కోసం తితిదే అధికారిక మొబైల్ యాప్ కూడా వినియోగించవచ్చని సూచించింది.

## అవినాష్ ముందస్తు బెయిల్ ఉత్తర్వులు నిలిపివేసిన సుప్రీం

రోహత్గీ వాదనలు వినిపించారు. వాదనలు విన్న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పక్కన పెట్టింది. అవినాష్ ముందస్తు బెయిల్ ఉత్తర్వులను నిలిపివేసింది. తెలంగాణ హైకోర్టు అలాంటి ఉత్తర్వులు జారీ చేయకూడదని స్పష్టం చేసింది.. సీబీఐకి హైకోర్టు అలాంటి నిబంధనలను విధించడం సరికాదని పేర్కొంది. హైకోర్టు ఆదేశాల వల్ల సీబీఐ దర్యాప్తుపైనా ప్రభావం పడుతుందన్న సుప్రీం.. జూన్ నెలాఖరు వరకు సీబీఐ దర్యాప్తు గడువును పొడిగించింది.

ఈ నెల 25 వరకు అవినాష్‌ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ సునీత సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. గత శుక్రవారం ఈ పిటిషన్‌పై తొలిసారిగా విచారణ చేపట్టిన న్యాయస్థానం హైకోర్టు ఉత్తర్వులను తప్పుబట్టింది. తాజాగా సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. మరోవైపు ఈనెల 25 వరకు అరెస్టు చేయవద్దని అవినాష్ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. మంగళవారం హైకోర్టులో కేసు విచారణ ఉన్నందున అప్పటి వరకు అరెస్టు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ విజ్ఞప్తిని మన్నిస్తే ఉత్తర్వులు పరస్పరం విరుద్ధంగా ఉంటాయన్నారు. మరోవైపు విచారణ సమయంలో నిందితులకు సీబీఐ లిఖితపూర్వక ప్రశ్నలు ఇవ్వాలనడం అసమంజసమని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విచారణకు హాజరుకావాలంటూ సీబీఐ అధికారులు ఈ నెల 16న నోటీసులు జారీ చేశారు. అక్కడికి రెండు రోజుల వ్యవధిలోనే ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, ఉదయకుమార్ రెడ్డిలను పోలీసులు అరెస్టు చేయడంతో.. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ నెల 25 వరకు అరెస్ట్ చేయవద్దంటూ సీబీఐని ఆదేశించింది. అయితే అప్పటి వరకు సీబీఐ కార్యాలయంలో ప్రతి రోజూ విచారణకు హాజరుకావాలని అవినాష్‌రెడ్డికి షరతు విధించింది. అవినాష్‌కు ప్రశ్నలను రాతపూర్వకంగా ఇవ్వాలని.. విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని సీబీఐకి ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 25న తుది ఉత్తర్వులు జారీ చేస్తామంటూ విచారణను వాయిదా వేసింది. దీనిపై వివేకా కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

## ఆధారాల్లేకుండా నేరారోపణలు చేయొద్దు..

నాయకులు, శ్రేణులు ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.

ప్రతి విమర్శలు, తీవ్రమైన ఆర్థిక నేరాల గురించి మాట్లాడాల్సి వచ్చినపుడు ముందుగా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ దృష్టికి తీసుకెళ్లండి. వారి సూచనలు, సలహా మేరకు మాట్లాడండి. పార్టీలోని నాయకులు, వీరమహిళలు, జనసైనికులు మాట్లాడే ప్రతి మాట పార్టీపై ప్రభావం చూపుతుంది. అందుకే పార్టీలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాట్లాడే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవాలి. స్థాయి, తీవ్రత హద్దులు దాటినట్లు సభ్య సమాజం భావించని విధంగా మన మాటలు ఉండాలి.

ఆధారాల్లేకుండా నేరారోపణలు చేయొద్దు..

ఒక వ్యక్తి గురించి మాట్లాడే సమయంలో అకారణంగా వారి కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించవద్దు. ఆధారాలు లేకుండా నేరారోపణలు చేయొద్దు.. అది పార్టీకి, సమాజానికి మంచిది కాదు. నన్ను విమర్శించే వారికీ, వ్యక్తిగతంగా దూషించే వారికి బదులు చెప్పే సమయంలో నేను చాలా అప్రమత్తంగా ఉంటానన్న సంగతి మీ అందరికీ తెలిసిందే. ప్రతి అక్షరాన్ని, మాటను బేరీజు వేసుకుంటూ హద్దులు దాటకుండానే కొంత తగ్గి బదులు చెబుతాను. ఎందుకంటే మన నుంచి వచ్చే ప్రతీ మాటకు అంత బలం ఉంటుంది.. ఆ బలం అపసవ్యంగా మారకూడదు.

సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎవరిపైనా ఆర్థిక నేరారోపణలు చేయొద్దు. మీడియాలో వచ్చిందనో.. ఎవరో మాట్లాడారనో నిర్ధారణ కానీ అంశాలపై చెప్పొద్దు. పొత్తులపై సోషల్ మీడియాలో వచ్చే సమాచారం ఆధారంగా మాట్లాడకండి. ఈ విషయంలో మేలు చేసే నిర్ణయం నేనే స్వయంగా తీసుకుంటా. సయోధ్యగా ఉన్న రాజకీయపక్షాల్లో చిన్నా చితకా నాయకులు మనపై ఏమైనా విమర్శలు చేస్తే వాటిని ఆ నాయకుడి వ్యక్తిగత విమర్శలుగా భావించండి. వాటిని ఆయా పార్టీలకు ఆపాదించవద్దు" అని పవన్ బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

## శంకర సాయిరాం ఆధ్వర్యంలో

# సత్యసాయి ఆరాధన మహోత్సవాలు



గాజువాక (విజయభాను న్యూస్ ): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 12 వ ఆరాధన మహోత్సవాలు శ్రీ సత్యసాయి సేవా సమితి పెదగంట్యాడ, శ్రీ సత్య సాయి భజనమండలి వేంపల్ నగర్ ఆధ్వ ర్యంలో శంకర సాయిరాం పర్యవేక్షణలో వేంపల్ నగర్ సత్యసాయి భవనంలో 12 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశిష్ట అతిథిలుగా మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్యా, 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు తదితరులు పాల్గొని సత్యసాయి బాబాకీ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందిని సామాజిక సేవా తత్పరలుగా ముందుకు నడిపిస్తున్న సత్యసాయి ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. వంశీరెడ్డి మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి పెదగంట్యాడ, శ్రీ సత్య సాయి భజనమండలి వేంపల్ నగర్ ఆధ్వర్యంలో శంకర సాయిరాం పర్యవేక్షణలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతో మంది నారాయణాలకు అమృత కలశాలు అందించడం, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎన్నో వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు ఉచితంగా విద్య, అవసరమైన వస్తువులు అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పేరు. అనంతరం 22 నిత్యావసర వస్తువులను సుమారు 70 మందికి అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు.సూరిబాబు. రవేన్ద్ర. రామారావు. మానోహర్శ్రీను. భాస్కర్. బాబురావు. కొండబాబు పాల్గొన్నారు.

# వైసీపీ విధ్వంసకర పాలనకు అడ్డుకట్ట వేస్తాం : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా యర్రగొంపాలెంలో కాన్వాయ్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.

అధికారం లో ఉన్న మంత్రి సురేష్ అర్ధనగ్న ప్రద ర్శన చూస్తే ప్రజాస్వామ్యమే సిగ్గుపడుతోందన్నారు,దళితుల ఆత్మగౌరవాన్ని నడివీధుల్లో అపహాస్యం చేసిన ఘనత మంత్రి సురేష్ కు దక్కిందన్నారు,వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో దళితులపై దాడులు జరుగుతున్నా,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదోవ పడుతున్నా,నోరు మెదపని మంత్రి ఆదిమూలపు సురేష్ అర్ధ నగ్న ప్రదర్శనతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడ్డుకోవాలని ప్రయత్నించడం సిగ్గుచేటు,మంత్రి సురేష్ దళిత ద్రోహి ఆయన కేవలం తన పదవి కాపాడుకోవడానికి, జగన్ మెప్పు పొందడానికే ఇటువంటి దుశ్చచర్యలకు పూనుకుంటున్నారు. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ని హత్య చేస్తే అతడిని పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయలేదు, కిరాయి మూకలతో రాళ్ల దాడి చేయించిన మంత్రి ఆదిమూలపు సురేష్ పై క్రిమినల్ కేసులు పెట్టి, మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోండ్రు డిమాండ్ చేశారు. అధికారం చేపట్టిన నుండి ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని జగన్ మోహన్ రెడ్డి వద్ద తాకట్టు పెట్టిన దళిత మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వం దళిత మంత్రిని అడ్డు పెట్టుకుని చంద్ర బాబు పర్యటనకు ఆటంకం కలిగించాలని కుట్ర చేసారన్నారు,ప్రతిపక్ష నేతకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర పోలీసులపై ఉంది అలాంటిది పోలీసులు వైసీపీ నేతలకు కొమ్ముకాస్తున్నారు,వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిచినా కనీసం రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యలేక తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని దుయ్యబట్టారు.

ఈ మీడియా సమావేశంలో...

తెలుగుదేశం పార్టీ నాయకులు రాజాం మండల పార్టీ అధ్యక్షుడు జడ్డు.విష్ణు, రేగిడి మండలపార్టీ అధ్యక్షులు కిమిడి.అశోక్, బీసీ సెల్ సాధికారిక కమిటీ సభ్యులు కె.మహేష్,ఎస్సీ సెల్ స్టేట్ సెక్రెటరీ. జరజాన.నీలయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నం నాయుడు, విజయనగరం బీసీ సెల్ అధ్యక్షుడు గురవాన నారాయణ రావు, పొట్టా.చిట్టిబాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఉల్లంఘనలో రాష్టమంత్రులు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : ప్రపంచ దేశాలలో ఆతి విలువైన భారత రాజ్యాంగానికి అడుగడుగునా తూట్లు పొడుస్తున్న వైకాపా ప్రభుత్వ పెద్దలపై తగిన చర్యలు తీసుకోవాలని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైకాపా రౌడీమూకలు రాళ్ళదాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని గంటా నూకరాజు అన్నారు.రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం యర్రగొండపాలెంలో పర్యటిస్తున్న చంద్రబాబు నాయుడుపై మంత్రి ఆదిమూలపు సురేష్ కనుసన్నల్లో జరగడం సిగ్గుచేటని అన్నారు. పధకం ప్రకారమే ఇటువంటి చర్యకు పాల్పడ్డారని అన్నారు. ఎన్ఐఏ భద్రతలో ఉన్న చంద్రబాబుపై దాడులు చేయడం దేనికి సంకేతమని అన్నారు. ప్రజా స్వామ్యాన్ని గౌరవించి, కాపాడవలసిన ప్రజా ప్రతి నిధులే ఈవిధమైన దుస్సం ఘటనలకు పాల్పడటం సిగ్గుచేటని అన్నారు.కోడికత్తి కేసు, వివేకానంద రెడ్డి కేసు విచారణ వేగవంతం కావడం, దోషులు ఎవరని నిర్ధారణకు రావడం, ఇదే విషయమై రాష్ట్రమంతా చర్చ జరుగుతున్న సందర్భంగా ప్రజల ఆలోచనలను దారి మళ్లించడానికి చేసే నికృష్ట ప్రయత్నాలే ఇటువంటి నీతిమాలిన చర్యలని గంటా నూకరాజు అభివర్ణించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాజ్యాంగ నియమావళిని గౌరవించి పాలన చేయాలని అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ప్రజలందరూ హార్షిస్తారని గంటా నూకరాజు ప్రభుత్వానికి సూచించారు.

# సీనియర్ సివిల్ జడ్జి సేవలకు ఘనంగా సన్మానం

## టెక్కలి బార్ అసోసియేషన్ న్యాయవాదులు



టెక్కలి, విజయభాను న్యూస్ : టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి టి.హారిక అనంతపురం జిల్లా 'గూటి' సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయిన సందర్భంగా టెక్కలి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆమెకు ఘనంగా వీడ్కోలు తెలిపి సన్మానించారు. కోవిడ్ సమయంలో టెక్కలి వచ్చి గత 3 సంllరాలుగా న్యాయవాదులుకు, కక్షిదారులకు ఏ విధంగా ఇబ్బందులు కలుగకుండా సత్వర న్యాయం అందించి పలు కేసులను పరిష్కరించారని న్యాయవాదులు కొనియాడారు. టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దివ్వల వివేకానంద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి.బాబురావు, ఖజానా వెంకటరావు, ధవళ రాజేశ్వరరావు, పిరియా, సాయిరాజు, అంపోలు వైకుంఠరావు, పి.ఆనందు, కె.ఈశ్వర రావు, పి.చంద్రుడు, ఎ.రాజేష్, పి.మధుబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి ఎల్.బాలకృష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమం నందు కోటబొమ్మాళి, కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆరిపాక పంచాయతీకి ఉత్తమ పంచాయతీ అవార్డు



సబ్బవరం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండలం, ఆరిపాక పంచాయతీకి జిల్లాలో ఉత్తమ పంచాయతీగా అవార్డు లభించింది. ఈ మేరకు జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉత్తమ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పట్టన్ శెట్టి రవి సుభాష్ చేతులమీదుగా ఆరిపాక గ్రామ సర్పంచ్ పాలిశెట్టి పార్వతికి అవార్డు అందజేశారు. ఈ యొక్క అవార్డు గ్రామపంచాయతీలో స్వయం సమృద్ధి మరియు మౌలిక సదుపాయాలు కేటగిరీలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ పాలిసెట్టి పార్వతి మాట్లాడుతూ ఈ యొక్క అవార్డు రావడానికి మా పంచాయతీకి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న మమ్మల్ని ప్రోత్సహిస్తున్న స్థానిక పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు లిఅన్నంరెడ్డి అదీప్ రాజులి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి, మండల స్థాయి అధికారులకు, గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు మరియు ఎంపీటీసీ (వైస్ ఎంపీపీ) కి పాలకవర్గానికి స్థానిక నాయకులకు, సచివాలయం సిబ్బందికి, వాలంటీర్ వ్యవస్థకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అవార్డ్ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కుమారుడు జిల్లా వైసిపి యువజన విభాగం అధ్యక్షులు సురేష్ రాజ్, ఈవోపీఆర్డీ మహేష్ ,పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ,సీనియర్ నాయకులు, ఎన్ పి రాజు, బండారు వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# 3వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



భీమునిపట్నం , విజయభాను న్యూస్ : భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని, జోనల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కార్యరూపం దాల్చడం లేదని టి డీ పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు.సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకి భీమిలి జోన్ 3వ వార్డు టి డి పి నాయకులు సమస్యలపై వినతిపత్రం అంద ˇజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య దర్శి గంటా నూకరాజు కమీషనర్ దృష్టికి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీచ్ రోడ్డులో ఉన్న జలగెడ్డ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అయినటువంటి మంచినీరు, షెడ్లు లేవు. అదేవిధంగా దహన కార్యక్రమాలు చేయుటకు ప్లాట్ ఫారాలు లేవు వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. నేరళ్లవలస కోలనీలో కొత్తగా సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. రెల్లివీధి, బర్మాకోలనీ భావులు శిదిలావస్తకు చేరాయని . వాటిపై ఐరన్ గ్రిల్స్ వేయాలని ఎగువపేట చెరువు పూర్తిగా పాడై దుర్గంధం వెదజల్లుతుంది. దీని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారనీ వాటిని పరిశీలించి . పరిష్కరించాలని గంటా నూకరాజు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టి డీ పీ నాయకులు సంకురుభక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చరవాణి ధ్వని ... జగనన్నే మళ్ళీ రమ్మని



విశాఖపట్నం, (విజయ భాను న్యూస్) : విశాఖ దక్షిణ శాసన సభ్యులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశానుసారం, డాబాగార్డెన్స్ అంబేద్కర్ కూడలిలో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా లక్షలాది మిస్డ్ కాల్స్ ద్వారా తమ అభిమానాన్ని చాటిన ప్రజలకు సంఘీభావం తెలుపుతూ, 31, 32, 27, 42 వార్డుల వైసీపీ నాయకులు, కన్వీనర్లలు, గృహ సారధులు, వాలంటీర్లు అంబేద్కర్ సాక్షిగా ప్రజలకు ధన్యవాదములు తెలియజేసారు. క్లస్టర్ 1 ఇంచార్జి దొడ్డి రామానంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వందలాదిగా నాయకులు, వాలంటీర్లు పాల్గున్నారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు అర్పించి, తదనంతరం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజల తరుపున పాలాభిషేకం చేశారు. క్లస్టర్ ఇంచార్జి రామానంద్ మాట్లాడుతూ, గత రెండు వారములుగా రాష్ట్రమంతా జగనన్న జపమే ప్రజలంతా చేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డియే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. ప్రజలలో ఉన్న అభిమానంతో రెట్టించిన ఉత్సాహంతో కాన్వెనోర్లతో ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆసిస్సులు తీసుకుంటామని తెలియజేసారు. కార్యక్రమంలో 27 వార్డ్ అధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి, 31 వార్డ్ అధ్యక్షులు దొడ్డి బాపు ఆనంద్, విశాఖ దక్షిణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోణి దేవా తదితరులు పాల్గున్నారు.

# ఓటరు వెరిఫికేషన్ నూటికి నూరు శాతం పూర్తి

## క్లస్టర్ ఇన్‌ఛార్జ్, పెరుమాల్ల నిర్మల



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం, గరుగుబిల్లి పంచాయతీ బూత్ నెంబర్ 268లో ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మాపింగ్ నూటికి నూరు శాతం ఈరోజు పూర్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల క్లస్టర్ ఇంచార్జి నెంబర్ 12 శ్రీమతి పి. నిర్మల బూత్ కన్వీనర్ ఇంటి. సూర్యనారాయణ పడిశెట్టి సునీత, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు, యువకులు పాల్గొనడమైనది.

# విజయభాను

## సంపాదకీయం

### చెరిపేస్తే చరిత్ర చెరగదు !

కాలనాళికలో నిక్షిప్తమైన మంచి, చెడుల చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదు. తొలగిస్తే తొలగిపోదు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని విద్యా సంస్థల పాఠ్యాంశాల్లో తమకు అనుకూల మైనవి ఉంచి, ప్రతికూలమైనవి తొలగించేస్తే సచ్ఛీలు రమైపోతామనే భ్రమలతో సంఘ్ పరివార్, బిజెపి చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుమాలినవి. కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో నడిచే జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సిఇఆర్‌టి) ఇటీవల పది, 12 తరగతుల పాఠ్యపుస్తకాల నుంచి భారతదేశ చరిత్రకు సంబంధించిన ప్రధానమైన పాఠ్యాంశాలను తొలగించడం సంఘ్ పరివార్ తుంటరి చేష్టలకు పరాకాష్ట. మహాత్ముని హత్య, తదనంతరం సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి ప్రధాన పాఠ్యాంశాలను తాజాగా తొలగించారు. కోవిడ్ నేపథ్యంలో సిలబస్ భారాన్ని తగ్గించే క్రమంలో హేతు బద్ధీకరణతో కొన్ని పాఠ్యాంశాలను తొలగిస్తున్నామంటూ గతేడాది ఎన్‌సిఇఆర్‌టి ప్రకటించింది. జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొదించే పాఠ్యాం శాలను, సంఘ్ పరివార్ నేతల అసలు బాగోతాన్ని చాటి చెప్పే అధ్యాయాలను, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పే అంశాలను, లౌకికతత్వం, ప్రజాస్వామ్యం వంటి రాజ్యాంగ విలువలను పెంపొందించే పాఠ్యాంశాలను ఇప్పటికే తొలగించారు. తాజాగా ప్రచురించిన కొత్త పుస్తకాల్లో ప్రధానంగా జాతిపిత మహాత్మాగాంధీకి సంబంధించిన పాఠ్యాంశాలు, అలాగే సంఘ్ పరివార్‌పై నిషేధం వంటి భాగాలను తొలగించేశారు. గతేడాది సిలబస్ భారాన్ని తగ్గించాలనే పేరుతో తొలగిస్తే ఈ ఏడాది తొలగింపులకు కారణాలే చెప్పకపోవడం గమనార్హం. సంఘ్ పరివార్‌కు ప్రతికూలంగా ఉన్న పాఠ్యాంశాలు తొలగించేసి తాము సచ్ఛీలురమని అబద్ధాలు ప్రచారం చేసుకోవడానికి ఇదొక ఎత్తుగా కనిపిస్తోందే తప్ప మరో కారణమేదీ కానరాదు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచిన స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయిన చీకటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువకిశోరాలు ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి భారతావనికి స్వేచ్ఛ ప్రసాదించేందుకు నవ్వుతూ ఉరికంబమెక్కితే..పట్టుమని పది రోజులు కూడా కారాగారవాసాన్ని భరించలేక వి.డి సావర్కర్ వంటి నాటి మతతత్వ నేతలు బ్రిటీష్ పాలకులకు మోకరిల్లిన సిగ్గుమాలిన చరిత్ర సంఘ్ పరివార్‌ది. దేశానికి స్వతంత్రం సిద్ధించిన తర్వాత కూడా వారిది హీన చరిత్రే. మహాత్మ గాంధీ హత్య మొదలు..గోద్రా అనంతర మారణహోమం దాకా..గౌరీ లంకేష్, గోవింద్ పన్సారే, నరేంద్ర దభోల్కర్ వంటి హేతు వాదులను బలిగొన్న ముసుగు గూండాలు మొదలు కొని..దళితులను, మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్న గోగూండాల వరకు.. వినాశకర, విధ్వంసకర మూఢత్వ భావజాలం నిండిన తడారని నెత్తుటి చరిత్ర సంఘ్ పరివార్‌ది. చరిత్రను మతోన్మాద ధోరణులతో తిరిగి రాయడానికి చేస్తున్న ప్రాజెక్టులో ఇది ఒక భాగం. కేవలం మతతత్వ అభిప్రాయ భేదాలను ప్రాతిపదికగా తీసుకుని కాలగర్భంలో నిక్షిప్తమైన గతాన్ని తొలగించలేమన్న ఇంగితం కూడా మోడీ సర్కార్‌కు లేకపోయింది. మొఘల్ సామ్రాజ్యం గురించిన మొత్తం అధ్యాయాలను తొలగించడం ద్వారా చరిత్రను వక్రీకరించే మెజారిటీవాదుల ధోరణిని ఎన్‌సిఇఆర్‌టి చర్య ప్రతిబింబిస్తోంది. మహాత్మా గాంధీ హత్య, తదనంతరం ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించడానికి దారితీసిన పరిస్థితులకు సంబంధించిన కీలకమైన పాఠ్య భాగాలను తొలగించడం కచ్చితంగా ఆర్‌ఎస్‌ఎస్ విచ్ఛిన్నకర, హింసాత్మక పాత్రను తుడిచిపెట్టే ఉద్దేశ్యం మినహా మరొకటి కాదు. హేయమైన ఈ చర్యలను చైతన్యశీలురైన ప్రజానీకమే తిప్పికొట్టాలి. మన రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చింది. కానీ మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ విరుద్ధంగా విద్యను కేంద్రీకరించే పన్నాగాలు కొనసాగిస్తోంది. ఏకపక్షంగా నూతన విద్యా విధానాన్ని రుద్దుతోంది. కేంద్రీకరణ, కాషా యీకరణ, వ్యాపారీకరణ గావించే ఈ యత్నాలను ప్రజలందరం ప్రతిఘటించి తీరాలి. పార్లమెంటును దాటవేసి, రాష్ట్రాలను, విద్యతో సంబంధమున్న అన్ని పక్షాల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ భారత విద్యా వ్యవస్థను నాశనం చేయాలని చూస్తున్న సంఘ్ పరివార్ ఆగడాలను ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టాలి.

# వినతులు పరిష్కారం, అభివృద్ధిపై దృష్టి సారించండి

## – ఉత్తరంలో సమీక్ష సమావేశం నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్పొరేటర్లుతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వచ్చిన వినతులు,అలాగే గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన వినతులు,నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.

వాటిపై కార్పొరేటర్లు అందరూ ఒక రిపోర్టు తయారు చేసుకుని పనులను పరిష్కరించే విధంగా ప్రణాళిక చేయాలని ఈ సందర్భంగా కె.కె రాజు కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి & శ్రీనివాస్,పెద్దిశెట్టి ఉషశ్రీ,కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,కె.వి.యన్ శశికళ,వార్డు అధ్యక్షులు నీలి రవి తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవ నిర్వహణపై జ్యుడీషియల్ కమిటీ వేయాలి

- నిర్వహణలో ప్రభుత్వం విఫలమైంది
- అతి పెద్ద క్షేత్రానికి పూర్తిస్థాయి ఈవో లేకపోవడం దురదృష్టకరం
- మాజీ సీఎం చంద్రబాబు పై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలో బ్లాక్ డే వంటిది



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : చందనోత్సవం నిర్వహణపై జ్యుడీషియల్ కమిటీ వేయాలి అని మాజీ మంత్రి గంటా డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతు చందనోత్సవం నిర్వహణ లో మొత్తంగా ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. సాధారణ భక్తులకు పెద్దపీట వేయడమే లక్ష్యం గా టిడిపి హయాంలో పనిచేసేవారమని గుర్తు చేశారు.సింహాచలం వంటి అతిపెద్ద క్షేత్రానికి పూర్తి స్థాయి ఈఓ లేకపోవడం ఏంటి అని ప్రశ్నించారు. ద్వారకా తిరుమల కు ఈఓను ఇక్కడ ఇన్చార్జ్ గా ఎలావేస్తారు.సాక్షాత్తు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామే అసహనానికి గురయ్యారంటే అర్థం చేసుకోవాలి.అంతరాలయ దర్శనం అనువంశి కదర్మకర్తలకు మాత్రమే ప్రవేశం వుండాలని కమిటీ చెప్పింది.చందనోత్సవం లాంటి ఒక్క రోజు ఉత్సవాన్నే నిర్వహించలేనంత చేతకాని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది.ఇది క్షమించరాని విషయం విచారణపేరుతో కమిటీ వేస్తే సరిపోదు దీనికి జుడీషియల్ కమిటీ తో విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. కమిటీకి కాల పరిమితి కూడా నిర్ణయించాలి అన్నారు.ప్రభుత్వం మనస్సుపెట్టి చేయకపోతే ఎలాంటి దుస్థితి ఏర్పడుతుందో స్వయంగా చూసినట్లయ్యింది. మొన్న చంద్రబాబుపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే లాంటిది. దాడులను ఎవరు ప్రోత్సహించారో వారిని గుర్తించి కేసు నమోదు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతు చందనోత్సవం వైఫల్యాలకు దేవాదాయశాఖ మంత్రి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉత్సవాలు చేస్తున్నారు. పొరుగున వున్న ఒడిశా భక్తులు సింహాచలానికి అత్యధికంగా వస్తారు.వారి దగ్గర ఏపి పరువుపోయిందన్నారు.తెలంగాణా నుంచి ఇంద్రకరణ్ రెడ్డి వచ్చి ఇరుక్కుపోయారు. దర్శనం అయ్యిందో లేదో తెలీదు. యర్రగొండపాలెం ఘటన పై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలి.

ఎన్ ఎస్ జి అధికారిపై దాడి జరిగినందుకైనా అమిత్ షా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు, కార్పొరేటర్లు పీవీ నరసింహ, బల్ల శ్రీనివాస్ రావు,98 వార్డు అధ్యక్షులు పంచదార్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కనకాలరాజుకు ఘన సత్కారం

యానం, విజయ భాను : కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గం ఇటీవలయానం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రావణ రాజు ఆత్మీయ సన్మానం అందుకున్నారు. కనకలపేట మరియు భీమ్ నగర్ స్కూల్ ప్రీ ప్రైమరీ టీచర్ దాసరి మంగాదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కనకాల రాజును ఇటీవల నూతన బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శ్రావణ రాజు ను ఆమె కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ తరుణంలో పలువురు ఆయనకుఅభినందనలు తెలిపారు.

# కుడిపూడిని ఘనంగా సత్కరించిన పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి



యానం విజయ భాను యానం కేంద్రపాలిత ప్రాంతం యానం సరిహద్దు ఆంధ్ర మల్లవరం పంచాయతీ పత్తి గొందు బీసీ నాయకులు కుడుపూడి శివన్నారాయణ ఇటీవల ముమ్మిడివరం మార్కెట్ చైర్మన్గా నియమితులైన ఆయనను పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శివన్నారాయణ నివాసం వద్దు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన చైర్మన్ పదవికి ఈయనకు ఇవ్వడంతో ఆ పదవికి వన్నీ తెచ్చారని, బీసీలకు న్యాయం చేయడంలో జగన్మోహన్ రెడ్డి, ఎప్పుడు ముందుంటారని మల్లాడి కితాబ్ ఇచ్చారు. శివన్నారాయణ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో తిరిగే మనిషిని మల్లాడి వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ పలువురు నాయకులు తో పాటు యానం సంబంధించిన నాయకులు మల్లాడి వెంట ఉన్నారు.



**యనానికి కొత్తగా నియమితులైన యానాం మునిసిపల్ కమిషనర్ ద్విజ్ గోయెల్ ని మర్యాపూర్వకంగా కలిసి దుస్సలువతో సత్కరించిన ఆంధ్రప్రదేశ్ బిసిసేన జేఏసీ జనరల్ సెక్రటరీ చమల్లాడిబిసత్తిబాబు యానాంలో ఉన్న పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది ఇందులో ముఖ్యంగా యానాంలో ఉన్న గ్రామాల్లో దోమల బెడద ఎక్కువగా ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని దాని మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ఇంకో రెండు నెలలు తరువాత వరదలు వస్తాయి అని దానికి ముందుగానే మీరు మీ పరిధిలో ఉన్న కాలువలు అన్ని శుభ్రంగా ఉంచాలి అని కోరడం జరిగింది.వచ్చేది వర్షకాలం ఎక్కడి పడితే అక్కడ వర్షపు నీరు నిల్వ ఉండి పోతుంది అని కాలువలు అన్ని కూడా ఎప్పటికీ అప్పుడు శుభ్రం చెయ్యాలి అని కోరడం జరిగింది**

# ఉత్తమ పశు వైద్య శస్త్ర చికిత్స కునిగా జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ తలాటం సురేష్..

## ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచింది.. జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తలాటం సురేష్..

కాకినాడ రూరల్... :ఈనెల 22న చతిస్గడ్ రాష్ట్రంలో దుర్గ్ నగరంలో 19వ ఇండియన్ సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ ఆఫ్ కనైన్ ప్రాక్టీస్ మహాసభ నందు పశు వైద్య శస్త్ర చికిత్స విభాగంలో కాకినాడకు చెందిన పశు వైద్యులు డాక్టర్ తలాటం సురేష్ కు జాతీయస్థాయిలో ఉత్తమ పశు వైద్య శస్త్ర చికిత్స కునిగా కామదేను వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దక్షింకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వచ్చినది. ప్రస్తుతం డాక్టర్ టీవీ సురేష్ కుమార్ వెటర్నరీ డిస్పెన్సరీ కాకినాడ రూరల్ తిమ్మాపురం గ్రామం నందు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కాకినాడ శ్రీ వాస్ పెట్ క్లినిక్ నందు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈయన 1998 తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయంలో బీవీ ఎస్ సి అండ్ ఏ ఎం నందు డిగ్రీ పొంది, 2000లో బెంగళూరు పశువైద్య కళాశాలలో సర్జరీ విభాగంలో డిగ్రీ పొందారు. డాక్టర్ తలాటం సురేష్ కు జాతి స్థాయిలో ఈ అవార్డు రెండవది, గతంలో అమృత్ సర్ లో 2019 లో జరిగిన పశు వైద్య సదస్సు నందు ఉత్తమ క్లినిషన్ గా అవార్డు పొందారు.

# రైతులకు అవసరమైన వంగడాలు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి.

యంత్రసేవ కింద వ్యవసాయ ఉపకరణాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.ఇప్పటికే గతంలో సుమారు 6,500 ఆర్బీకేల పరిధిలోని సీహెచ్‌సీలకు వ్యవసాయ ఉపకరణాలను అందించామని, ఆర్బీకే స్థాయి సీహెచ్‌సీలకు రూ.8.2 లక్షలు, క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలకు రూ. 25 లక్షల విలువైన యంత్రాలు ఉంచుతున్నట్టు వెల్లడించారు.

### వైఎస్సార్ యంత్రసేవా పథకం కింద కిసాన్ డ్రోన్లు

జులై నాటికి 500 డ్రోన్లు ఇచ్చేందుకు వ్యవసాయశాఖ కార్యాచరణ. డిసెంబర్ నాటికి 1500కు పైగా డ్రోన్లు ఇచ్చే దిశగా వ్యవసాయశాఖ చర్యలు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు. తిరుపతి, కడప, మార్టేరు, విజయనగరంలలో డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇచ్చేందుకు వర్సిటీ చర్యలు. గతంలో సీఎం ఇచ్చిన ఆదేశాలమేరకు ఉత్తరాంధ్రలోని విజయనగరంలో శిక్షణకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు అధికారుల వెల్లడి. ఖరీఫ్ ప్రారంభానికి ముందు మే నెలలో రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధం కావాలని అధికారులకు సీఎం ఆదేశం. వైఎస్సార్ రైతుభరోసా కింద రైతులకు డబ్బు జమచేసేందుకు సిద్ధం కావాలని ఆదేశం. అర్హులైన రైతుల జాబితాలను వెల్లడించేందుకు చర్యలు తీసుకోవాలి.. మే 10 కల్లా అర్హులైన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తెలిపిన అధికారులు. సీఎం ఆదేశాల మేరకు ఆర్బీకేల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించిన అధికారులు. 467 వీఏఏ, 1644 వీహెచ్ఏ, 23 వీఎస్ఏ, 64 వీఎఫ్ఏ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి. 4656 ఏనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ల పోస్టుల భర్తీకీ చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు. ఖరీఫ్ సీజనల్లో రైతుల దగ్గరనుంచి సేకరించిన ధాన్యానికి దాదాపుగా చెల్లింపులు పూర్తి. రూ.7233 కోట్లకు గానూ రూ.7200 కోట్లు చెల్లించిన అధికారులు. ఖాతాల్లో సాంకేతిక పరమైన ఇబ్బందులు కారణంగా రూ.33 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్న అధికారులు. ఈ డబ్బునుకూడా వెంటనే చెల్లించాలన్న సీఎం. అలాగే తొలిసారిగా రైతులకు ఇస్తున్న గన్నీ బ్యాగులు, రవాణా ఖర్చుల పేమెంట్లు కూడా దాదాపుగా పూర్తిచేశామన్న అధికారులు. రబీ ప్రొక్యూర్‌మెంట్‌కు అన్నిరకాలుగా సిద్ధమవుతున్నామని తెలిపిన అధికారులు. ధాన్యం సేకరించిన తర్వాత రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలి. ఆ రశీదు వెనుక రైతులనుద్దేశించి సూచనలు తప్పనిసరిగా ఉండాలని సీఎం జగన్ వెల్లడి. నాణ్యతా ప్రమాణాలను కూడా అందులో పేర్కొనాలని సీఎం సూచన. రైతులనుంచి ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే, లేదా ధాన్యం కొనుగోలుకు అక్కడకు ఇక్కడకు వెళ్లమని ఎవరైనా చెప్తే ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబరు 1967 కూడా తప్పనిసరిగా పొందుపరచాలని సీఎం ఆదేశం. ధాన్యానికి మరింత ధర వచ్చేలా రైతులకు తగిన అవకాశాలు కల్పించాలి. విదేశాల్లో డిమాండ్‌ఉన్న వంగడాలను సాగు చేయడంపై రైతుల్లో అవగాహన కల్పించాలి. దీనివల్ల ఎగుమతులు పెరిగి వారికి మంచి ధర వస్తుంది.

రైతులకు అవసరమైన వంగడాలు, వాటి విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ప్రతి ఆర్బీకే పరిధిలో ఒక గోడౌన్ ఉండాలన్న కార్యాచరణ దిశగా ముందుకు సాగాలి. దీన్ని పరిగణలోకి తీసుకునే మ్యాపింగ్ చేశామన్న అధికారులు. దీంట్లో భాగంగా 1005 చోట్ల గోడౌన్ల నిర్మాణం చేపట్టామని, 206కుపైగా పూర్తయ్యాయని, మరో 93 గోడౌన్లు తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. జులై కల్లా వీటిని పూర్తి చేసి.. సీఎం ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామని వెల్లడి.

నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను ఆర్బీకేల ద్వారా అందిస్తున్న ప్రక్రియ మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని వైఎస్ జగన్ ఆదేశం ప్రతిఏటా ఈ పంపిణీ మొత్తం పెరగాలని సూచన. గత ఏడాది సుమారు 7 లక్షల టన్నులకు పైగా ఎరువులు అందించామని, ఈ ఏడాది మరింతగా పెంచుతామన్న అధికారులు. పంటల ధరలపై సీఎం యాప్ ద్వారా వచ్చిన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు మార్కెట్లో జోక్యం చేసుకుంటున్నామని తెలిపిన అధికారులు. సీఎం యాప్ ద్వారా వివిధ ప్రాంతాలనుంచి, వివిధ పంటలకు వస్తున్న ధరలు, వాటి పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్న సీఎం. నిరంతరం మాక్ డ్రిల్ చేస్తూ... ఈ విధానం పనితీరును పర్యవేక్షించాలన్న సీఎం. ఎక్కడైనా లోపాలు ఉంటేం వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. సీఎంయాప్ ఎలా పనిచేయాలన్నదానిపై నిర్దేశించుకున్న ఎస్ఓపీని నిరంతరం పర్యవేక్షించాలన్న సీఎం. ఎక్కడైనా రైతులకు కనీస మద్దతు ధర లభించలేని పక్షంలో వెంటనే జోక్యంచేసుకోవాలని అధికారులను ఆదేశించిన సీఎం.

ఈ సమీక్షా సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎం వీ యస్ నాగిరెడ్డి, ఏపీ వ్యవసాయశాఖ సలహాదారు ఐ తిరుపాల్ రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి హరికిరణ్, అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే, హార్టికల్చర్ కమిషనర్ ఎస్ ఎస్ శ్రీధర్, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ అండ్ వీసీ జి శేఖర్ బాబు, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ అండ్ ఎండీ జీ వీరపాండ్యన్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సామాజిక అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యం



గాజువాక(విజయభాను న్యూస్) : సామాజిక అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు,నువ్వే మా నమ్మకం జగన్ రెండో విడత కార్యక్రమం బీసీ రోడ్డు కాకతీయ కూడలిలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగనంతగా సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగు తున్నాయని చెప్పారు. ప్రతి గడపలోనూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. వైసీపీకి వస్తున్న ప్రజా స్పందనను చూసి చంద్రబాబు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులో ఈ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి,గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,కులుకూరి మంగరాజు,వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు,సింగంపల్లి దేముడు,సూర్య ప్రకాష్,జానా సతీశ్, పెంద్ర రాజు, యర్రా సతీశ్,మంత్రి మంజుల,వార్డు నాయకులు మంగునాయుడు, రాంబాబు,మంత్రి మంజుల,ఎల్వి రమణ,గండి అప్పరాజువిగ్నేస్,గొల్లపల్లి రాంబాబు,అర్జున్,అడిగర్ల రమణ, టి.రాంబాబు, పప్పల లక్ష్మీ,టీచర్ దేవి, అప్పలనర్సమ్మ, అన్నాజీ,( శీను రాజు, సుందరరావు, ఈశ్వరరావు, ఫణి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ మాధవి పుట్టినరోజు వేడుకలు



చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్): అరకు ఎంపి గొడ్డేటి మాధవి పుట్టినరోజు వేడుకలు నిరుపేదల ఆశీస్సులతో తన స్వగ్రామమైన శరబన్నపాలెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సుమారు 600 నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసి వారి ఆశీస్సులు పొందారు. ఇలాగే మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని ఎంపీ మాధవిని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళీ భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, ఎంపీపీ బడుగు రమేష్, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, ఎంపిటిసి సోమాగాంధీ, వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొడ్డేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ అధ్వర్యంలో ఆటిజం పై అవగాహన ర్యాలీ



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత శిఖరాలను అందుకుంటున్న నేటి సమాజం లో ప్రతిభా పాటవాలను సవాలు చేస్తూ నేటి తరంలో అనేక మంది పిల్లలు ఆటిజం లక్షణాలను ఎదుర్కుంటున్నారని దివీస్ డైరెక్టర్ మధుసూదనరావు దివి అన్నారు. చాప కింద నీరులా పెరుగుతున్న ఆటిజం పై అవగాహన పెంపందించుకోవాలి అనే సదుద్దేశంతో దివీస్ తమ సంస్థ ఉద్యోగులు అవగాహనా ర్యాలీ నీ విశాఖపట్నం లో రామకృష్ణ బీచ్ నందు నిర్వహించినట్లు జనరల్ మేనేజర్ వై.ఎస్. కోటేశ్వర రావు తెలియజేశారు. ఈ ర్యాలీలో ప్రజ్వలవాణి వెల్ఫేర్ సొసైటీ ద్వారా లబ్ది పొందుతున్న 5 గురు పిల్లలతో కలిసి సంస్థ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ డాక్టర్ సుచిత్రబాలకృష్ణ పాల్గొన్నారు. 15 వసంతాలకు పైగా తమ సొసైటీ అనేక మంది పిల్లలకు చేయూతగా నిలిచిందని, కానీ ఇటువంటి అవగాహన ర్యాలీ నీ వైజాగ్ లో ప్రప్రదమంగా దివీస్ సంస్థ మాత్రమే నిర్వహించిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆటిజం పిల్లలకు ఎన్నో సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రేరణా చౌదరి, రెయిన్బో హాస్పిటల్, పాల్గోని మాట్లాడుతూ ఆటిజం లక్షణాలు అవ గాహనతో మాత్రమే గుర్తించడం సాధ్యమని తెలియజేశారు. అటువంటి లక్షణాలు ఉన్నవారిని చిన్న వయసులో గుర్తించి సరైన సహకారం అందిస్తే సమస్య తీవ్రతను చాలా వరకు అరికట్టవచ్చని తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని అందుకు సహకారం అందించేందుకు తాను సిద్ధమని తెలియ జేస్తూ ఈ ర్యాలీ నీ నిర్వహించిన దివీస్ యాజ మాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యమానికి చేయూత నందిచిన అన్ని ప్రభుత్వ శాఖల వారికి మరియు దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.దేవేందర్ రావు ధన్యవాదాలు తెలుపుతూ వారి సహకారంతో భవిష్యత్తులో ఆటిజం పై మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాక్షించారు.

# మరిన్ని అవార్డులకు కృషి చేయాలి

## మండల పరిషత్ అధ్యక్షురాలు సుర్ల రాజేశ్వరి సూచన



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, విజయభాను న్యూస్ : మండలంలోని అన్ని పంచాయతీలు జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచాలని మండల పరిషత్తు అధ్యక్షురాలు స్వర రాజేశ్వరి సూచించారు.

సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఆమె ఘనంగా నిర్వహించారు. ప్రతి పంచాయతీ ఏదో ఒక విధానంలో బహుమతి పొందడం ఆనంద దాయకంగా ఉందని ఆమె అన్నారు. సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు సర్టిఫికెట్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యన్ జయ మాధవి, పరిపాలన అధికారి రమణబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం పలువురు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు డి పట్టాలు పంపిణీకి తగిన చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. గిరిజన రైతులకు డి.ఫారం పట్టాలు పంపిణీ చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమ వారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు, గిరిజన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేసారు. 250 గ్రామాలలో ఇంకా వెక్టరైజేషన్ చేయవలసి ఉందన్నారు. అడ్డతీగల, రంపచోడవం, మారేడిమిల్లి, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకువ్యాలీ మండలాల్లో వెక్టరైజేషన్ పనులు వేగం పెంచాలన్నారు. మ్యుటేషన్లు చేయడంలో జాప్యం చేయకూడదని అన్నారు. పివిటి జి ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఫారం 6,ఫారం 7 సేకరణ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మే 15 వ తేదీలోగా బి ఎల్ ఓలతో సమావేశాలు నిర్వహించాలని తాహాశీల్దారులకు సూచించారు. బి. ఎల్. ఓలకు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. బి ఎస్ ఎన్ ఎల్, జియో సెల్ టవర్ల నిర్మాణాలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు. ఉపాధి హామీలో ప్రత్యామ్నాయ పంట లకు ప్రణాళికలు గాంజాయి సాగు నిర్మూలనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజన రైతులు మంచి దిగుబడులు సాధించి విధంగా లాభదాయకమైన పంటలను వేయడానికి ప్రోత్సహించాలన్నారు. జాబ్ కార్డుదారులందరకి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో నెల 30లక్షల జాబ్ కార్డుదారులకు ఉపాధి పనులు కల్పించాలని లక్ష్యాలను నిర్దేశిస్తూ ఎంపిడి ఓలు సచివాలయాలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వ నుండి జీతాలు తీసుకుంటూ సక్రమంగా పనిచేయకపోతే సచివాలయం సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

..10 మంది ఎంపిడి ఓలకు షోకాజ్‌నోటీసులు జారీ..

ఉపాధి పనులు సక్రమంగా చేయని వి. ఆర్ పురం,మారేడి మిల్లి, రంపచోడవరం, కూనవరం, వై.రామవరం,గంగవరం, పాడేరు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, జి.మాడుగుల, దేవీపట్నం ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సక్రమంగా విధులు నిర్వహించని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల ఎస్ ఆర్ లు కలెక్టరేట్‌కు పంపించాలని ఎంపిడి ఓలను ఆదేశించారు. ఈ సమావేశాలలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ, వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ, సూరజ్ గనోరే, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్స్యవ, డి. ఆర్. ఓ . పి. అంబేద్కర్ , సర్వే సహాయ సంచాలకులు వై. మోహన రావు, ద్వమా పిడి రమేష్ రామన్, డి .ఎ.ల్. పి. ఓ , పి. ఎస్ .కుమార్ జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, 22 మండలాల తాహాశీల్దారులు, ఎంపిడి ఓలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృకి అవార్డులు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : : జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎమ్పిడిఒ కార్యాలయం ఏర్పర్చిన కార్యక్రమంలో ఖాజీపాలెం-5, రాజన్నపాలెం-4, దుప్పితూరు-3, అచ్యుతాపురం-2, వెదురు వాడ-2, ఉప్పవరం, జగ్గన్నపేట, కొండకర్ణ, దిబ్బపాలెం, చిప్పాడ, దోసూరు పంచాయితీల సర్పంచ్లు అధికారులకు ఎమ్పిడిఒ విజయలక్ష్మి అవార్డులతో పాటు సోమవారం అభినందనలు తెలిపారు. అచ్యుతాపురం పంచాయితీకిగాను స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు అలాగే సామాజిక భద్రత కలిగిన పంచాయితీగా రెండు పురస్కారాలు లభించడంతో సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు, సెక్రటరీ అమ్మాజీ ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్పిపి కోన సంధ్య లచ్చన్నాయుడు, ఇఒపిఆర్డి ఎమ్. రాధిక, కో-జెడ్పిటిసి నర్మాల కుమార్ మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో దాహం తీర్చడం అందరి బాధ్యత

## సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వేసవిలో దాహం తీర్చడం అందరి బాధ్యత అని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు . సోమవారం స్థానిక గ్రంధాలయం ఆవరణలో సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు.

గ్రంధాలయాధికారి డి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో...

ప్రారంభమైన చలివేంద్రంలో మజ్జిక, మంచినీరు పంపిణీ చేశారు.

పంచాయితీ సెక్రటరీ అమ్మాజీ, పోలీసు స్టేషన్ సిబ్బంది, పంచాయితీ అసిస్టెంట్ మూర్తి హాజరై బాటసారులకు నీళ్ళు, మజ్జిక అందించి వేసవి దాహం తీర్చారు.

# జగన్ రెడ్డి అవినీతి అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారు



గాజువాక (విజయభాను న్యూస్) : అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని జైలుకి పంపుతాయని గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.

తెలుగుదేశంపార్టీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన గాజువాక టిడిపి కార్యాలయం నందు గాజువాక నియోజకవర్గ క్లస్టర్,యూనిట్,భూత్ ఇంచార్జీలు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్సులుతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రైనర్స్ గా విశాఖ పార్లమెంటరీ ఐటీడీపీ అధ్యక్షులు కోట నరేష్, ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్, రియల్ టైం స్టేటజి పార్లమెంట్ కోఆర్డినేటర్లు మహమ్మద్ గౌస్, టెక్నికల్ కో ఆర్డినేటర్ వినీత్ శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పార్టీ రూపొందించిన యాప్లను సక్రమంగా వినియోగిస్తూ సోషల్ మీడియాలో దూసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

నియోజవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు,లోకేష్ లు నూతన టెక్నాలజీని పార్టీ సేవలకు వినియోగిస్తూ మనఅందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారని అటెక్నాలజీని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.

జగన్ రెడ్డి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని చర్లపల్లి జైలుకి పంపుతాయిని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలను పోయి తెలుగుదేశం పార్టీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. క్లస్టర్,యూనిట్,భూత్ ఇంచార్జీలు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు పాల్గొన్నారు.

## కాపునాడు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చెల్లూరు గౌరినాయుడు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక సరస్వతి సమాజం లో పి.బాల మాస్టారు ఆధ్వర్యంలో కాపునాడు సంక్షేమ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ-సమావేశంలో సభ్యులందరు నూతన కార్యవర్గం అధ్యక్షులుగా చెల్లూరు గౌరి నాయుడు , ప్రధాన కార్యదర్శిగా ప్రగడ సత్యన్నారాయణ (చంటి) కోశాదికారి గా నాగిరెడ్డి వెంకట స్వామి లను మరియు 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సంధర్బంగా నూతన అధ్యక్షులు చెల్లూరు గౌరి నాయుడు మాట్లాడుతూ కాపునాడు ఐక్యతకు కృషి చేస్తానని అలాగే మన సంఘం తరుపున పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భీమిలి కాపునాడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వనిత వాకర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం




మధురవాడ (విజయభాను న్యూస్) : నగరంలో పెరుగుతున్న ఎండలు దృష్ట్యా ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరమని వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వరి పేర్కొన్నారు. మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి మొదటి బస్సు స్టాపు వద్ద సుమారు 60 రోజులు పటు ఉండేలా మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం వాకర్ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రటరీ ఐజక్, టీడీపీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి, 6 వ వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ వనిత వాకర్స్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవ కార్యక్రమాలు చేపట్టామని, ఎప్పటిలాగే ఎండాకాలంలో మజ్జిక చలివేంద్రాలని ఏర్పాటు చేసి ప్రతిరోజు పాదచారులకు వాహనదారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేయనున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమములు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు దాతలు చలివేంద్రం కోసం విరాళాలు అందించారు. కార్యక్రమంలో గాదే రోసి రెడ్డి, కార్యదర్శి ప్రసన్న, ఉపాధ్యక్షురాలు జ్యోతి కమల, చిన్నారి, విజయలక్ష్మి, నికిత, అపర్ణ, వరలక్ష్మి, కె.లక్ష్మి, సుజాత, సోమేశ్వరి,రోజా తదితరులు పాల్గన్నారు.

# అభివృద్ధి బాటలో విశాఖ ఉత్తరం

## – 42, 47 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తుంది. అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు.

**42 వ వార్డులో....**

గడప గడపకు మన ప్రభుత్వం నిధులుతో రూ, 20లక్షలు రూపాయల వ్యయంతో 1086237 సచివాలయం పరిధి రైల్వే న్యూ కోలని శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారు ఆలయం ఎదురు వీధి లో సీసీ డ్రైన్ లు మరియు కాలువలు నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీశ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారు ఆలయంలోకి వెళ్ళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్,డైరెక్టర్లు ప్రసాద్,నాగమణి,డి. ఈ భరణి, వార్డు నాయకులు గాలి ప్రసాద్,యడ్ల శ్రీనివాసరెడ్డి, గౌరీ, కృష్ణవేణి, సాజ్ హాన్,మాధవ్,గణేష్,నూకరాజు,రమణ మూర్తి,శ్రీనివాస రెడ్డి, వెంకటరావు, జగన్, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

**47వార్డులో.....**

వార్డులోని అరుంధతి నగర్ లో రూ,, 35 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. అరుంధతి నగర్ కొండపైన రూ,, 30 లక్షల రూపాయలు వ్యయంతో నూతన కమ్యూనిటి హాల్ నిర్మాణనికి శంకుస్థాపన చేశారు. సురేష్ రామ్ నగర్ కొండవాలు ప్రాంతంలో రూ,, 5 లక్షల రూపాయల వ్యయంతో సీసీ మెట్లు,డ్రైన్లు,రోడ్లు నిర్మాణంకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ భరణి, ఏ. ఈ అర్చన,వార్డు నాయకులు వసంతల అప్పారావు, రాఘవులు, విజయ్,సురేష్, కనకరాజు, గోవింద్, నరసింగ్, గురువోజి,అప్పన్న దొర, లక్ష్మణ్,సాయి, అనిల్,గ్రామ పెద్దలు,మహిళలు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శశి కాలేజ్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు







భీమునిపట్నం : విజయబాను న్యూస్ : జీ వి ఎం సీ రెండవ వార్డ్ సంగివలస లో ఉన్న శశి కాలేజ్ క్యాంపస్ లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ శశి విద్యా సంస్థలలో చేర్పించిన విద్యార్థులు నేడు ఎందరో ఉన్నత శిఖరాలు చేరుకున్నారనీ అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల పట్ల తల్లితండ్రులు కు బాధ్యత ఉండకుండా విద్యార్థులును పూర్తి బాధ్యతతో శశి సంస్థలు వారే చూసుకుంటారనీ చెప్పారు. విద్యార్థులు తల్లితండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకం ప్రతీ ఏడాది మేము సాధిస్తున్న ఫలితాలే కారణం అన్నారు. శశి విద్యా సంస్థల చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ మేము ఇక్కడ ఈ విద్యా సంస్థ స్థాపించిన నాటి నుంచి అతి తక్కువ వ్యవధిలోనే ప్రతీ ఏడాది ఐఐటి,నీట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ విశాఖకు తలమానికంగా నిలిచి నట్లు చెప్పారు. శశి విద్యా సంస్థలు లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల చెడు మార్గాలు కు పోకుండా చదువుపైనా తమ దృష్టి పెట్టేవిధంగా తమ లక్ష్యం చేరుకునే విధంగా ప్రోత్సాహం ఇస్తున్నామనీ తెలిపారు. అందుకే 10 వ తరగతి,ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఐఐటీ, జెఈఈ , నీట్ లలో జాతీయ స్థాయి ర్యాంకులు సునాయాసంగా సాధిస్తున్నారనీ అన్నారు. ఇక్కడ చదివిన వారు 92 మంది ఐఐటీ లో ఇంజనీరింగ్ సీట్లు,35 మంది ఎంబిబిఎస్ సీట్లు సాధించారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో శశి విద్యాసంస్థలు కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ,డైరెక్టర్ బూరుగుపల్లి రాధారాణి,ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**శశి కు అవిలా యూనివర్సిటీ తో ఒప్పందం:**

యునైటెడ్ స్టేట్ లోని మిస్సోరియా కు చెందిన అవిలా యూనివర్సిటీతో శశి ఇంజనీరింగ్ కళాశాల ఎంఓయు కుదుర్చుకున్నట్లు శశి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ తెలిపారు. దీనివలన అధ్యాపకులు, విద్యార్థులు రీసెర్చ్ పరంగాను నాలెడ్జ్ పరంగాను అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటాదనీ అంతే కాకుండా విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలంటే వారికి అవిలా యూనివర్సిటీ అవకాశం కల్పిస్తుందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో శశి విద్యా సంస్థలు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ,కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ,ప్రిన్సిపాల్ మహ్మద్ ఇస్మాయిల్,అవిలా యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 2030 నాటికి ప్రపంచ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్!

## – డిజిటలైజేషన్, ఫైనాన్షియలైజేషన్ తో ఆర్థిక వ్యవస్థ దూకుడు
## – ఎంపీ( రాజ్యసభ) విజయసాయిరెడ్డి




అమరావతి (విజయభాను న్యూస్): ఈ దశాబ్దం చివరికల్లా (2029-30) ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరిస్తుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ విషయానికి సంబంధించి అనేక అంశాలు వివరించారు. దేశంలోని కార్మికులు, కర్షకులు ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖడ్ ఓ సమావేశంలో అన్న మాటలు నిజమవుతాయని అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ సంస్థలు సైతం ధ్రువీకరిస్తున్నాయన్నారు. సాంకేతికపరిజ్ఞానం ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలను వారి ముంగిట్లోనే అందజేస్తున్నారని అంటూ భారత్ సాధించే విశేష ప్రగతిపై ధంఖడ్ విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు. ఉపరాష్ట్రపతి అభిప్రాయాలతో ఏకీభవించే విధంగా ప్రఖ్యాత గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ డూయిష్ బ్యాంక్ కూడా ఇండియాపై తన అంచనాలు ప్రకటించింది. 2030 నాటికి భారత వార్షిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 3.5 లక్షల కోట్ల డాలర్ల నుంచి 7 లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందన్నారు. ఇంతటి ఆర్థికాభివృద్ధిని మధ్యకాలంలో నిలకడగా సాధించాలంటే తరచు చెప్పే అధిక జనాభా లేదా వస్తు వినియోగం మాత్రమే సరిపోదు. ఈ రెండూ ఇండియాకు ఆర్థికంగా సత్తువ ఇచ్చే కీలకాంశాలని డూయిష్ బ్యాంక్ వ్యాఖ్యానించింది. తన అంచనాకు కారణాలు వివరిస్తూ, దేశంలో గణనీయ సంఖ్యలో ఉన్న యువత జనాభా ఆర్థిక అభివృద్ధికి ప్రధాన కారణం కాగా, ప్రభుత్వ విధానాలు దీనికి తోడవుతున్నాయని సంస్థ వివరించిందన్నారు. అయితే, భారత ఆర్థిక వ్యవస్థ 2025 కల్లా ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర మంత్రులు విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, 2027 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవరిస్తుందని ప్రపంచ దేశాల ఆర్థిక గమనాన్ని నిరంతరం విశ్లేషించే అంతర్జాతీయ ఆర్థిక సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఇటీవల అంచనా వేసిందని విజయసాయి రెడ్డి అన్నారు.

**డిజిటలైజేషన్, ఫైనాన్షియలైజేషన్ తో ఆర్థిక వ్యవస్థ దూకుడు.....**

నగదు వాడకం స్థానంలో డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడంతో ఉత్పాదకత పెరిగిందని విజయసాయి రెడ్డి అన్నారు. ఫైనాన్షియలైజేషన్ (మార్కెట్లు వంటి ఫైనాన్షియల్ సంస్థల సైజు, ప్రభావం పెరగడం) వల్ల సమాంతర ఆర్థిక వ్యవస్థ తగ్గిపోయింది. పరిశుభ్రమైన ఇంధన వినియోగం వల్ల కూడా వ్యవస్థలో సామర్థ్యం పెరుగుతుందని డూయిష్ బ్యాంక్ అభిప్రాయపడింది. ఇండియాలో పనిచేసే వయసున్న జనాభా సైజు విస్తరించడం మరో ప్రోత్సాహకర అంశమని అన్నారు. ప్రస్తుతం ఇలాంటి యువత సంఖ్య 2007లో చైనాలో ఉన్న స్థాయిలో ఇండియాలో ఉందన్నారు. భారత సమగ్ర జీడీపీ, తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి ఇదే విధంగా చైనాను పోలి ఉన్నాయని చెప్పారు. వచ్చే పదేళ్లలో దేశంలో పనిచేసే యువతరం సంఖ్యకు అదనంగా 9 కోట్ల 80 లక్షల మంది తోడవుతయని చెప్పారు. ప్రపంచంలో పనిచేసే జనాభా సంఖ్యలో పెరుగుదల ఒక్క ఇండియాలోనే 22 శాతంగా ఉంటుందని కూడా ఈ జర్మన్ సంస్థ అంచనావేసింది. సంతృప్తికర కొనుగోలు శక్తి ఉండే భారత మధ్య తరగతి ప్రపంచంలోనే అతిపెద్దదని తెలిపారు. ప్రస్తుతం 37 కోట్ల 10 లక్షల మంది మధ్య తరగతి (మిడిల్ క్లాస్) దేశంలో వస్తు వినిమయం పెరగడానికి దోహదం చేస్తోందన్నారు. వచ్చే దశాబ్దాల్లో కూడా వినియోగం పెరగడానికి భారత మధ్య తరగతి ప్రజానీకం కారణమౌతారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంస్కరణల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు కేవలం ఇంటి పనులకు పరిమితం కాకుండా ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. జేఏఎం (జన్ ధన్ అకౌంట్, ఆధార్ నంబర్, మొబైల్ ఫోన్) అనే మూడు ఆయుధాలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పక్కదారులు పట్టకుండా కాపాడుతున్నాయని, భారత అభివృద్ధికి ఇది మరో కీలక అంశమని అన్నారు. జేఏఎం ద్వారా నగదు బదిలీ వేగంగా, సునాయాసంగా జరుగుతున్న కారణంగా కోట్లాది మంది సామాన్య ప్రజానీకానికి మేలు చేకూరుతోందని వెల్లడించారు. మౌలిక సందుపాయాల్లో అత్యంత ప్రధానమైన రహదారుల అభివృద్ధి, విస్తరణ మున్నెన్నడూ లేని విధంగా ముందుకుసాగుతున్నాయి.

రహదారుల వ్యవస్థకు ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యం వల్ల ఇప్పుడు దేశంలో రోజుకు సగటున 36 కిలోమీటర్ల పొడవైన రోడ్డు మార్గాలు నిర్మిస్తున్నారని చెప్పారు. గడచిన పది సంవత్సరాల్లో ఇండియాలో మొత్తం 73,000 కిలోమీటర్ల పొడవు గల రహదారులు నిర్మించారు. ఇటీవల కాలంలో దేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా, శుభ్రమైన వంట పద్ధతులు అమలు చేయడంలో సాధించిన ప్రగతి కూడా దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టడానికి పురికొల్పుతోందని ఆయన అన్నారు.

# జనం విశ్వసించే ఏకైక వ్యక్తి జగన్

## – జిల్లాలో 5.26 లక్షల కుటుంబాల్లో మెగా సర్వే పూర్తి
## – మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం(విజయభాను న్యూస్) : దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని వినూత్న కార్యక్రమం జగనన్నే మా భవిష్యత్ అని, ఈ మెగా పీపుల్స్ సర్వే ద్వారా ఇప్పటివరకూ రాష్ట్రంలోని కోటి కుటుంబాలను నేరుగా కలిశామని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో వస్తున్న స్పందనతో ప్రతిపక్షాలు ఉలిక్కి పడుతున్నాయని అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో మొత్తం పది నియోజకవర్గాల్లో ఈనెల 7 నుంచి ఇప్పటివరకూ 5,26,632 కుటుంబాలను నేరుగా కలిశామని అన్నారు. ప్రజలకు అందుతున్న లబ్ధిని వివరిస్తూ మెగా సర్వేలో వైఎస్సార్ సీపీకి వారంతా చూపిస్తున్న సానుకూల ధోరణితో ప్రతిపక్ష పార్టీ నిద్రలేని రాత్రులను గడుపుతోందన్నారు. ప్రజల ఇళ్లను నేరుగా సందర్శించి వారితో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు మాత్రమే ప్రభుత్వం పట్ల వారి దృక్పథం చూడగలమని, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ కార్యకర్త నుంచి నాయకుల వరకు దీన్ని ఆస్వాదిస్తున్నారన్నారు. ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ పొందుతున్న వృద్ధుల ముఖాల్లో అది కనిపిస్తోందని, అమ్మ ఒడి కృతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న ఆ తల్లుల చిరునవ్వుల్లో, నవరత్నాల అమలుతో లబ్ధి పొందుతున్న కుటుంబాల ఆశీస్సులతో ప్రజా స్పందన తెలుసుకోగలుగుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, వారి పిల్లలు తమ భవిష్యత్తు కోసం విశ్వసించే ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని ఈ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా తేటతెల్లమైందని కృష్ణదాస్ పేర్కొన్నారు.

## కాలుష్య నియంత్రణలో భాగంగా ఆటోలో ప్రయాణించిన నగర మేయర్



విశాఖపట్నం : విధి నిర్వహణతో పాటు కాలుష్య నియంత్రణకు లోబడి ప్రజా రవాణాను వారంలో ఒక్కరోజు క్రమము తప్పకుండా ఉపయోగిస్తున్న నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ను పలువురు అభినందిస్తున్నప్పటికీ, జివిఎంసి ఉద్యోగులు, అధికారులు కొద్దిమంది ప్రజా రవాణాను ఉపయోగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి యంత్రాంగం తీసుకున్న నిర్ణయం మేరకు ఆరిలోవ లోని ఆమె క్యాంప్ కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఆటోలో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని "డయల్ యువర్ మేయర్", "స్పందన" తో పాటు ఇతర కార్యక్రమాలు ముగించుకొని మరలా విద్యుత్ వాహనములో తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చాలా మంది ఉద్యోగులు, అధికారులు తమ సొంత వాహనాలను వదిలి ప్రజా రవాణాలను ఉపయోగించాలని, తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కుతున్నారని, జివిఎంసి చుట్టూ ప్రభుత్వ వాహనాలు, ఉద్యోగుల సొంత వాహనాలు ఉన్నాయని, జివిఎంసి యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై మీకు బాధ్యత లేదా..? అని హెచ్చరించారు. ఇక పై జివిఎంసి చుట్టూ ఎటువంటి వాహనాలు కనిపించకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంలో ఒక్క రోజు బస్సు లేదా ఆటో, సైకిల్ ను ఉపయోగించి కార్యాలయానికి ఉద్యోగులు చేరుకోవాలని, అలా చేయని ఉద్యోగులు, అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.

# ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు







విజయనగరం (విజయభాను న్యూస్) : ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం జోన్ వారు సోమవారం రామ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్, వీటినిగిరి, విజయనగరం వద్ద 6,7,8 మరియు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వెంకట రమణ రావు, సిహెచ్. జోనల్ మేనేజర్ మరియు వెంకట రమణ, ఏజిఎం బహుమతులను మరియు సర్టిఫికెట్లను అందచేసారు. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం లో ఆర్. వెంకటేశ్వర రావు, చైర్మన్ (ప్రాజెక్ట్స్) మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు. క్విజ్ విజేతలను అభినందించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ - యాంకర్ మాసం వేడుకలను పురస్కరించుకుని తమ సంస్థ సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా రామ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ హాస్టల్ విద్యార్థులకు సుమారు 200 కంచాలు (ప్లేట్స్) మరియు గ్లాసులను ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం విరాళంగా అందచేయటం జరిగినది. ఈ సందర్భంగా " ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ టుగెదర్ ఫర్ బిగ్గర్ థింగ్స్ " (గొప్ప విషయాలు సాధనకు కలసి పని చేద్దాం) అన్న అంశం గురించి జోనల్ మేనేజర్ ఉపన్యసించారు. ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం పరిధిలోని అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం మొత్తం ఆరు జిల్లాలలో బ్యాంక్ 47 శాఖలను కలిగి ఉందని, సుమారు రూ. 6800 కోట్లు వ్యాపారం నిర్వహించామని ఆయన అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సర కాలంలో ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం జోన్ %మీవీజు% క్రింద రూ.200 కోట్లకు పైగా మంజూరు చేసి మరియు అందచేయటం జరిగినదని మరియు వ్యవసాయ-ఆభరణాల రుణాలు రూ.175 కోట్ల వృద్ధికి పైబడి, ఎస్‌హెచ్‌జి సుమారు రూ. 150 కోట్లు వ్యాపర నిర్వహణ జరిగినట్లు వివరించారు.

# డాక్టర్ కందుల నాగరాజుకు పాస్టర్ల ఆశీస్సులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజును పలువురు చర్చి పాస్టర్లు కలిసి తమ ఆశీర్వాదాలను అందించారు. ఆదివారం అల్లిపురం లో డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం పరిధిలో గల పలు చర్చిలకు చెందిన పాస్టర్లు ఆయన్ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ కందుల నాగరాజు జనం మనిషి అని కొనియాడారు. నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేపడుతూ ఎంతోమందికి సహాయం చేసిన వ్యక్తి అని ప్రశంసించారు. రాజకీయాలకతీతంగా డాక్టర్ కందుల నాగరాజు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలు ఆయన వెంట ఉన్నారని చెప్పారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తారని పేర్కొన్నారు. ఆయన రాజకీయ భవిష్యత్తు బాగుందని కొనియాడారు. భవిష్యత్తులో ఆయనకు అంతా మంచే జరుగుతుందని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో పాస్టర్లు సైమన్, అమర్ మోస, స్వర్ణ రాజు, హైజాక్, సిహెచ్ ఫిలిప్,రుషి, గాలి పార్వతి, హోసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మడకపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

## ముఖ్య అతిధిగా మంత్రివర్యులు గుడివాడ హాజరు



పరవాడ, (విజయభాను న్యూస్) : పరవాడ మండలం కన్నూరు పంచాయతీ మడక పాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర పరి శ్రమలు, పెట్టుబడులు, వాణిజ్య, ఐ. టి శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని ముందుగా సుమారు 76 లక్షల రూపాయలు నిధులు తో మంజూరైన మంత్రిపాలెం నుండి మడక పాలెం వరుకు నిర్మిస్తున్న బి.టి రోడ్డు ను ప్రారంభించారు. అనంతరం సుమారు 8.65 లక్షల రూపాయిల నిధులు తో అంగన్వాడీ భవనాన్ని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వీరికి కన్నూరు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి , ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీను ,పిఎసియస్ డైరెక్టర్ మడక సూరిబాబు మాజీ సర్పంచ్ కోరుకొండ వెంకట రమణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మడకపాలెం గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి వారికి ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వివరిస్తూ ప్రతి అవ్వకు ప్రతి అక్కకు చెల్లెమ్మలకు ఉన్న కష్టాలను , ప్రజల నుండి అనేక సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ నవరత్నాల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందుతున్న విషయాన్ని వారి నుండి అడిగి తెలుసుకుంటూ జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ముందుకు వెళ్తున్నారు. కన్నూరు పంచాయతీ లో ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ద్వారా సుమారు 9 కోట్ల 57 లక్షల రూపాయల ద్వారా లబ్ది చేకూరింది అని తెలిపారు. అర్హత ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం అందక పోతే,తన దృష్టికి తీసుకు వస్తే సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్రం ఏదయినా ఉందంటే అది ఒక్క ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలనే లక్ష్యంతోనే సలహాలు,సూచనలు కోరుతూ గడప గడపకూ మన ప్రభుత్వం అనే వినూత్న కార్యక్రమానికి ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గాంధీజీ కలలు కన్న సమాజ స్థాపన కోసం నిరంతరం వై.యస్ జగన్మోహన రెడ్డి పనిచేస్తున్నారని,ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అందులో భాగంగానే గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, సి.సి రోడ్లు, డ్రైనేజీ లు నిర్మిస్తు అభివృద్ధి జరుగుతుంది అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను కల్పిస్తూ,ఆర్థికంగా వెనుకబడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసియస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, తహసీల్దార్ ప్రకాశ్ రావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, పెద ముషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరవు, ఎమ్ డైరెక్టర్ నదియా, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు గంతకోరు రవి, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో పౌర హక్కుల నేత ప్రొఫెసర్ సుబ్బారావు కి నివాళులు



విశాఖపట్నం (అల్లిపురం) (విజయభాను న్యూస్) : పౌర హక్కుల నేత సుబ్బారావు ఆదర్శం గా అందరూ సమాజంలో పనిచేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి చిట్టిబాబు అన్నారు. ఆదివారం విశాఖ పట్నంలో అల్లి పురం సిపిఐ కార్యాలయం లో జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించంగా, సభలో ఏయూ అంత్రోపాలజీ ప్రొఫెసర్ పిడియస్ పాల్ ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఆదివాసీలపై చారిత్రక క్రమంలో జరుగుతున్న దాడిని వారి హక్కుల్ని రాజ్యం అణచివేసిన విధానాన్ని సోదాహరణంగా వివరించారు . చత్తీస్గఢ్లో ఆదివాసులపై జరిగిన డ్రోన్ల దాడిని , పౌర హక్కుల సంఘం నిర్వహించిన నిజ నిర్ధారణ కమిటీ రిపోర్ట్ ని రాష్ట్ర పౌర హక్కుల సంఘం సెక్రటరీ చంద్రశేఖర్ సోదాహరణగా వివరించారు. పిఓడబ్ల్యు అధ్యక్షురాలు యమ్ లక్ష్మీ ప్రస్తుత ప్రభుత్వాలు ఆదివాసీలకి ఎలాంటి అండదండలు కల్పించడం లేదన్నా రు. ఉదాహరణ వాకపల్లి అని వాకపల్లిలో ఆదివాసీ మహిళలపై జరిగిన అత్యాచారాన్ని 16 ఏళ్ల తర్వాత అత్యాచారం జరిగిందని గుర్తిస్తూనే , న్యాయం చేయలేదన్నారు.

అధిక సంఖ్యలో హాజరై ప్రొఫెసర్ కు ఘన నివాళులు అర్పించారు.

# అధికారుల భాధ్యతా రాహిత్యం చందనోత్సవం వైఫల్యానికి కారణం

ఆనందపురం, విజయభాను న్యూస్ : ప్రత్యక్షంగా అధికారులు పరోక్షంగా ప్రభుత్వ బాధ్యత రాహిత్యం చందనోత్సవం వైఫల్యానికి కారణమని ఆనందపురం మండలం వెములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటలో పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సింహాద్రి అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సామాన్య భక్తులను దేవుడికి దూరం చేసేలా అధికారులు వ్యవహరించారని, స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. గుంపులుగా పోలీసులను పెట్టారే తప్ప ఏర్పాట్లు సరిగా లేవని విమర్శించారు. అధికారులు నేతల సేవలో తరిస్తే కిందిస్థాయి సిబ్బంది విధుల్లో నానా అవస్థలకు గురయ్యారని ఈ క్రమం లోనే 3వ పట్టణానికి చెందిన కానిస్టేబుల్ గారి జగదీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలవడం విచారకరమని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. ప్రారంభంలో నేతల సేవలో వున్న అధికారులు పలు సాంఘీక మాధ్యమాల్లో వచ్చిన చందనోత్సవం నిర్వహణలో డొల్లతనం బయటపడ్డంతో చివరకు నానా అవస్థలు పడ్డారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా చందనోత్సవం నిర్వహణ జరిగిందని దీనికి అధికారులతో పాటు ప్రభుత్వ వైఫల్యమే కారణమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

# పంచాయతీలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఎంపీపీ శెట్టి నీలవేణి




అనంతగిరి, విజయభాను న్యూస్ : అభివృద్ధి చెందితేనే రాష్ట్రాల అభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ అంశాలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు ప్రశంస పత్రాలను అందజేశారు. సర్పంచులు, ఎంపీటీసీల తో పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో స్వయం పరిపాలనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల పటిష్ట పరిచేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చిందని ఆమె పేర్కొన్నారు. గతంలో పంచాయతీ స్థాయిలో వీఆర్వో కార్యదర్శి మాత్రమే అందుబాటులో ఉండే వారిని ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ వల్ల గ్రామస్థాయిలో పది నుంచి 12 మంది ఉద్యోగులు వివిధ శాఖల్లో అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

అదేవిధంగా మార్చి బడ్జెట్ ముగిసిన సందర్భంగా నిధుల అడ్జస్టెంట్ ప్రతి ఏటా జరుగుతుందని దానివల్ల నిధులు వెనక్కి పోయాయాని అపోహ నుంచి బయటకు రావాలని ఆమె పేర్కొన్నారు. సకాలంలో నిధులను వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పంచాయతీల సిసి చార్జీలు సకాలంలో కట్టకపోవడంతో ఆ భారం అంతా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ పంచాయతీ నిధుల నుంచి సిసి చార్జీలను ఖర్చు పెడుతుందని దానివల్ల విద్యుత్ వ్యవస్థ పటిష్ట పరిచేందుకు అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. దీనిని అర్థం చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించే విధంగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లిదీసరి గంగరాజులి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందితే మండల అభివృద్ధి జరిగినట్టేనని అందువల్ల ప్రతి పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సర్పంచులు కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో అవార్డులో పొందిన సర్పంచ్లకు కార్యదర్శిలకు ఎంపీటీసీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏవివి కుమార్,

ఈఓపిఆర్డి మల్లేశ్వరరావు ఏవో లక్ష్మీనారాయణ సర్పంచులు ఫోరం అధ్యక్షులు అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా ,సర్పంచులు ఎంపీటీసీలు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 27 నుంచి కూర్మనాథుని కళ్యాణోత్సవాలు

శ్రీకూర్మం, విజయభాను న్యూస్ : శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో ఈ నెల 27 నుంచి మే 5వ తేదీ వరకు స్వామివారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో గురునాథరావు, ప్రధాన అర్చకుడు చామర్ల సీతారామ నృసింహాచార్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నిర్దేశిత రోజుల్లో నవాహ్నిక దీక్షతో కల్యాణ క్రతువు జరిపిస్తామని, మే 1న కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. వేడుకల్లో భాగంగా ఆదివారం వైదిక సిబ్బంది స్వామి పందిరిరాట కార్యక్రమం చేశారు. పరిసర ప్రాంతాల్లోని భక్తులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చాం...ఆదర్శంగా నిలిచాం,జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. : పాడేరు.. జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పాడేరు-1 సచివాలయం పరిధిలోని బక్క పనుకు, గడ్డి కాలనీ గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మేలులను వివరించారు. ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా తెలుసుకోగలుగుతున్నారు. గృహ యజమానుల అనుమతి మేరకు ఆయా ఇళ్లకు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిస్తున్నారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం పథకాలను అందు తున్న తీరును అడిగి తెలుసు కుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అందు తున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు? మరింత మెరుగైన పాలన అందించేందుకు ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని సత్వర పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందుతున్న లబ్ధిదారులను ప్రభుత్వంపై అభిప్రాయం తెలుసుకునేందుకు శ్రేణులు మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

# జగనన్న కాలనీ నిర్మాణాల్ని వేగవంతం చేయండి



## - జీవిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం,(**విజయభాను న్యూస్**) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలను వేగవంతం చేయాలని జీవిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ లే-అవుట్ల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం ఆయన జీవిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జగనన్న కాలనీ లే-అవుట్ స్పెషల్ ఆఫీసర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలు 69 లే-అవుట్లలో నిర్మిస్తున్న ఇండ్లను వేగవంతం చేసి నిర్ణీత సమయానికి లబ్ధిదారులకు అందించాలని, లే-అవుట్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఇప్పటికే అన్ని లే-అవుట్లలో నిర్మాణ పనులు మొదలయ్యాయని ఒక్కొక్క లే-అవుట్ కి ఒక్కొక్క స్పెషల్ నియమించడం జరిగిందని, వారు ఆయా లే-అవుట్ లో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదిక అందించాలన్నారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని సమకూర్చాలని ఆదేశించారు. అలాగే నగరంలో నిర్మిస్తున్న 35 వేల టిడ్కో ఇండ్లను పూర్తిచేయాలని, ఇప్పటికే పూర్తి అయిన ఇండ్లకు మ్యాపింగు, రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను, తదితర పనులు వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలని ఏపీడీలను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, డిడి (హార్టికల్చర్) ఎం దామోదరావు, హౌస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, పర్యవేక్షక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఏపీడీలు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.




# ఏయూలో చెయిర్ ప్రొఫెసర్‌కు నిధులు అందించిన ఎంఆర్‌సి గ్రూప్




ఆంధ్రవిశ్వవిద్యాలయం (**విజయభాను న్యూస్**) : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ఎంఆర్‌సి గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మిరెడ్డి రాంబాబు నిధులను అందించారు. తమ సంస్థ పేరుతో ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని కోరుతూ లేఖను, చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సైతం చెక్ రూపంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి అందజేశారు. సోమవారం ఉదయం వీసీ ప్రసాద రెడ్డితో కార్యాలయంలో భేటీ అయ్యారు.

విద్యను అందించి తమ అభివృద్ధికి దోహదపడిన ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతి తనకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని అందిస్తోందని కొమ్మిరెడ్డి రాంబాబు అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో తామంగా భాగస్వాములం అవుతామన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.

ఏయూలో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటుకు ముందుకువచ్చిన ఎంఆర్‌సి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్, ది కనకమహాలక్ష్మి కో ఆప్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ కొమ్మిరెడ్డి రాంబాబును వర్సిటీ తరపున వీసీ అభినందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, పాలక మండలి సభ్యులు ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అభివృద్ధిని తెలుసుకునే విధంగా

# మా నమ్మకం నువ్వే జగన్ మెగా పీపుల్స్ సర్వే

- సుమారు ఒక కోటి కుటుంబాలకు ఈ సర్వే చేరువైంది
- టిడిపికి దమ్ము ధైర్యం ఉంటే ఒంటరిగా పోటీ చేయగలమని అనగలరా
- మాజీ మంత్రి గంటా ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి
- కోట్ల రూపాయలు నిధులతో ఉత్తరం సంపూర్ణంగా అభివృద్ధి జరుగుతుంది
- విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు






విశాఖ ఉత్తరం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలుసుకునే విధంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఏప్రిల్ 7న మా నమ్మకం నువ్వే జగన్ మెగా పీపుల్స్ సర్వే మొదలు పెట్టారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో సచివాలయాలు, ప్రతీ 50 ఇళ్లకు వాలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందించారు.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే నమ్మకంతో మెగా పీపుల్స్ సర్వే పేరుతో జగనన్నే మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ ఆధ్వర్యంలో నిజాయితీతో, నిబద్ధతతో ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వహించాము.

ఈ సర్వే దేశంలోనే విశేష ప్రజాదరణ సంపాదించుకుందనీ అన్నారు.సుమారు కోటి కుటుంబాలకు ఈ సర్వే చేరువైందని, ప్రజల నుండీ ప్రభుత్వం నుండి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతీ ఒక్కరి నుండీ అభిప్రాయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల దగ్గర నుంచి వచ్చిన స్పందన క్యాడర్ లో ఉత్సాహం చూసి ఏప్రిల్ 29 వరకూ జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని అన్నారు.ఈ యొక్క సర్వే ఫలితాలను ఏప్రిల్ 29న వెల్లడించబోతున్నాం.

ఈ కార్యక్రమం విజవంతంగా కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకుల నోర్లన్నీ మూతపడ్డాయని ,టీడీపీ నాయకులకి నిజంగా దమ్ము ధైర్యం ఉంటే ప్రజల ఆదరణ ఉంటే, ప్రజల మీద నమ్మకం ఉంటే ఒంటరిగా పోటీ చేయగలమని ప్రకటించగలరా ఆని సవాల్ విసిరారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూసుకుంటే 6 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మేమే నిర్మించి ప్రారంభించడం చేయడం జరిగిందని.అవే కాకుండా మరో మూడు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు కార్యక్రమంలో భాగంగా ఒక్కో పాఠశాలకి నలభై లక్షలు నుంచి సుమారు రెండున్నర కోట్ల వరకు వెచ్చించి అభివృద్ధి చేశామని అన్నారు.ఎప్పుడు ఏ పక్షాన ఉంటారో ఇప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఏవో రెండు భవనాలు ఫొటో పెట్టాడు దానికి మేము కౌంటర్ గా మేము సంబంధించి పెట్టడం జరిగింద ఒక స్కూలు, మూడు హాస్పటల్స్ , 2.5 కోట్లతో అభివృద్ధి చేసిన పార్కు లనీ కౌంటర్ పెట్టడం జరిగిందనీ అన్నారు.ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ తప్పుడు రాజకీయాలు మానుకోవాలని, మంచి పనుల మీద బురదజల్లే కార్యక్రమాలను మానుకోవాలని కె.కె.రాజు సూచించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారి పిల్లి గోవింద్ కార్పొరేటర్స్ కె. అనిల్ కుమార్ రాజు,సాడి పద్మ రెడ్డి,ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, ఉష్శ్రీ,కంటిపాము కామేశ్వరి, వి.ప్రసాద్,రేయ్యి వెంకట రమణ, శశికళ,48వార్డు ఇంచార్జ్ నీలిరవి,సీనియర్ నాయకులు మురళి కృష్ణ రెడ్డి,సురేష్,బల్లశ్రీను,కె. సుశీల,కె.చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# స్పందన వినతులను సకాలంలో పరిష్కరించాలి

## వేడిగాలులు, అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజల జాగ్రత్తగా ఉండాలి

### - జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జిల్లాలో ప్రజల నుండి వచ్చే స్పందన వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి , ఇతర అధికారులతో కలసి జాయింట్ కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పెండింగ్ దరఖాస్థులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 190 విజ్ఞప్తులు అందాయి. వేడిగాలులు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజల జాగ్రత్తగా ఉండాలి: జాయింట్ కలెక్టర్ వేడిగాలులు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు వెళ్లవద్దని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించే మార్గాలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మరియు వేడిని అధిగమించడానికి ప్రజలకు సహాయపడే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వడదెబ్బ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురవుతున్న వారికి ప్రథమ చికిత్స చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.బాధితులకు ప్రతి (పి హెచ్ సి ) లో ప్రత్యేక పడకలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, డ్వామా అధికారులు ప్రజలకు మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులు తెల్లవారుజామున పని చేసేలా డ్వామా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆర్బీకేల ద్వారా రైతులకు సూచించాలని ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో పిలలు త్రాగుటకు సరిపడ మంచినీరు ఏర్పాటు చేయాలని డీఈఓ కు సూచించారు.

ఈ నెల 26వ తేదిన డీఆర్సీ సమావేశం: ఈ నెల 26వ తేదిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

# గీతంలో ప్రపంచ మేధోహక్కుల దినోత్సం

సాగర్‌నగర్ (**విజయభాను న్యూస్**) : ప్రపంచ మేధోహక్కుల దినోత్సవం ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగపూర్ లోని రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రోపర్టీ మేనేజ్‌మెంట్ తో కలిసి నిర్వహించిన ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో ఐపిఆర్ నిపుణుడు, పేటెంట్స్ అండ్ డిజైన్స్ విభాగం అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ ఎన్.సూర్యవంశీ పాల్గొని ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలకు తప్పనిసరిగా మేధోహక్కులు పొందాలని ఆయన సూచించారు. విశ్వవిద్యాలయాలలోని పరిశోధకులు తమ ఆవిష్కరణలను రీసెర్చి పబ్లికేషన్స్ కంటే ముందు పేటెంట్ హక్కులు పొందడానికి ప్రాదాన్యత ఇవ్వలన్నారు. పేటెంట్ హక్కులతో పాటు భౌగోళికంగా ప్రాధాన్యత గల అంశాలను ఐపిఆర్ పరిదిలోకి తీసుకురావచ్చుఅన్నారు. తిరుపతి లడ్డు, బెంగాలి రసగుల్లా, డార్జిలింగ్ టీ వంటివి సహితం ఐపిఆర్ ద్వారా నమోదుఅయ్యాయని ఆయన పేర్కొన్నారు. పుస్తక రచనలకు, డిజైన్‌లు, పేయింటింగ్‌లకు, సంగీతానికి కాపీరైట్ పొందడం అవసరం అన్నారు. గతంలో కంటే ప్రస్తుతం ఐపిఆర్ విధానాలు సరళీకృతం ఆయ్యాయని ఆయన వెల్లడించారు. విద్యార్థులు, పరిశోధకులు తమ ఆవిష్కరణల ద్వారా వాణిజ్య ప్రయోజనాలను పొందాలంటే పేటెంట్ అవసరం అని గుర్తించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు మాట్లాడుతూ న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ఐపిఆర్ చట్టాలు, నిభందనల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళా పారిశ్రామిక వేత్తల ప్రాధాన్యత పెరుగుతున్న నేపద్యంలో వారికి సహితం ఐపిఆర్ పై అవగాహన అవసరమన్నారు. గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా పి.పప్పు మాట్లాడుతూ పరిశ్రమలు, విద్యా సంస్థలు మధ్య మెరుగైన సంబంధాలు నూతన ఆవిష్కరణలకు దారి తీస్తాయన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ లా అసిస్టెంట్ ప్రొఫెసర్ చిత్ర సక్సెన సంధాన కర్తగా వ్యవహరించారు.

## విజ్జిస్ ఎంపీఎల్ విజేత

# ఎస్.ఎన్.డి.టైగర్స్




మధురవాడ (విజయభాను న్యూస్) : ఏప్రిల్ 15నుంచి 23వరకు పీఎంపాలెంలోని ఏసీఏ-విడిసిఏ బీ గ్రౌండ్లో నిర్వహించిన విజ్జిస్ మధురవాడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో ఎస్.ఎన్.డి.టైగర్స్ చంద్రంపాలెం జట్టు విజేతగా నిలిచింది. ఈ టౌర్నమెంట్లో 8 జట్లు పాల్గనగా ఫైనల్లో బీవిపీ బుల్స్ బొట్టవానిపాలెం జట్టు పై చంద్రంపాలెం విజయం సాధించింది. 3వ స్థానంలో కొమ్మాది లయన్స్, నాలుగవ స్థానాన్ని మధురవాడ రాక్ స్టార్స్ కైవసం చేసుకున్నారు. ఆదివారం జరిగిన జరిగిన ముగింపు వేడుకల్లో విజేతలకు జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంప హనోక్, నగరాల ఛైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ, 7 వ వార్డ్ కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ వెంకట రావు ట్రోఫీలను అందించారు. మొదటి స్థానంలో నిలిచిన ఫ్రాంచైజ్ కె.వి.ఆర్ ఈవెంట్స్ గురునాథ్ కు లాక్షా రూపాయలు, రన్నర్స్ జట్టుకు 50 వేల రూపాయలు నగదు ప్రోత్సహకాలు అందించారు. కార్యక్రమంలో మధురవాడ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ నక్కా శ్రీధర్, మారుతి బాక్సింగ్ క్లబ్ వ్యవస్థాపకులు వంకాయల మారుతి ప్రసాద్, జగ్గుపిల్లి అప్పలరాజు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు ముదుండి రాజేశ్వరి, ఉమెన్%౨%చైల్డ్ వెల్ఫేర్ ఛైర్మన్ మంతెన మాధవి వర్మ, ఎం.డి.అహమ్మద్, కె.వి.ఆర్ ఈవెంట్స్ గురునాథ్, పోతిన ఎల్లాజీ, పోతిన శివ, కనకదుర్గ ఈవెంట్స్ కొర్రాయిసురేష్, నాగోతి వెంకట సత్యనారాయణ(జపాన్), పోతిన సోంపాత్రుడు, పోతిన చిన్ని, జగ్గుపిల్లినరేష్, పొట్టి ప్రసాద్,పోతిన హనుమంతు టిడిపి, సుబ్బారాజు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com